

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ష్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



సంపుటి 11 | సంచిక 102 | కర్నూలు | ఆదివారం 24-05-2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం బాధ్యత

ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి
ఆరోగ్యమే మనకు అసలు సిసలు సంపద
యోగా, ధ్యానం, ప్రాణాయామం జీవితంలో భాగం కావాలి
ఆగస్టు 15 నాటికి రాష్ట్రమంతటా సంజీవని
కండ్రిగలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమంలో చంద్రబాబు




చిత్తూరు,మే24(శ్రీచక్ర) ఆహారమే ఔషధం, వంటశాలే ఔషధ శాల. ఈ మాట నేను ఎప్పుడూ చెబుతాను. మనం తినే ఆహారమే మనకు తిరుగులేని ఆరోగ్యాన్ని అందిస్తుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. శనివారం చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం, యాదమరి మండలం కండ్రిగలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. తన వరకు తాను పూర్తి ఆహార నియమాలు పాటిస్తానని, మంచి అలవాట్లు, మంచి ఆహారం, వ్యాయామం, మంచి ఆలోచనల ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటివి జీవనశైలిలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సంపద ఉన్నవాళ్లకంటే ఆరోగ్యంగా ఉన్నవాళ్లే అదృష్టవంతులని ఉద్ఘాటించారు.ఈ సందర్భంగా 'సంజీవని' కార్యక్రమం ప్రాముఖ్యతను సిఎం వివరించారు. 'రామ రావణ యుద్ధంలో లక్ష్మణుడి ప్రాణాలు కాపాడేందుకు హనుమంతుడు సంజీవనిని తీసుకొచ్చారు. అదే స్ఫూర్తితో, డిజిటల్ హెల్త్ రికార్డులతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ కార్యక్రమానికి 'సంజీవని' అని పేరు పెట్టాం. సంపద కంటే ఆరోగ్యమే గొప్పది. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు అన్నారు' అని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచస్థాయి వైద్య సేవలను ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రమంతటా సంజీవని పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికీ ఒక ఏఐ డాక్టర్ ఉంటారని తెలిపారు. సంజీవని పథకం విస్తరణలో భాగంగా డబ్బు, హోదా, కార్లు ఎన్ని ఉన్నా.. అన్నింటికీ మించింది ఆరోగ్యమేనని గుర్తు చేశారు. సంజీవని పథకం కింద ఇంటి నుంచే 74 రకాల వైద్య పరీక్షలు చేయించుకునే అవకాశముందన్నారు. వ్యాధులు రాకముందే గుర్తించి, నివారించేందుకు ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు తెలిపారు. గత జూలైలో కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించి, మార్చి 15 నుంచి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని 19.75 లక్షల మంది ఆరోగ్యాన్ని కాపాడేలా చర్యలు తీసుకుంటున్నామని, ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ పథకంలో భాగంగా 42 రకాల వైద్య పరీక్షలను ప్రజల ఇళ్ల వద్దే నిర్వహించి, రిపోర్టులు అందిస్తామన్నారు. డాక్టర్ అపాయింట్‌మెంట్, వర్చువల్ కనెక్ట్ ద్వారా వైద్య సలహాలు, వ్యక్తిగత ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ వంటి సేవలు అందిస్తున్నట్లు వివరించారు. త్వరలోనే ఏఐ డాక్టర్ ద్వారా కూడా వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి వ్యక్తికి ఒక ఏఐ డాక్టర్ ఉంటాడని స్పష్టం చేశారు. వైద్య ఖర్చుల భారం నుంచి కుటుంబాలను గట్టెక్కించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్య, వైద్య రంగాలకు ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ఏడాది వైద్యరంగానికి రూ.19,305 కోట్లు కేటాయించామని, 15వ ఆర్థిక సంఘం నుంచి దేశంలోనే అత్యధికంగా రూ.2,601 కోట్ల ఆరోగ్య గ్రాంట్లు సాధించామని గుర్తు చేశారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ కింద ప్రతి ఒక్కరికీ రూ.2.5 లక్షల విలువైన వైద్యం, ఎన్టీఆర్ వైద్య సేవ, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.25 లక్షల వరకు ఖర్చులు భరిస్తామని హామీ ఇచ్చారు. ప్రకృతి బాగుంటేనే మనం బాగుంటామని, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని సిఎం చంద్రబాబు అన్నారు. సమర్ధ నీటి నిర్వహణతో భూగర్భ జలాలను పెంచగలిగామని, దీనికి అన్నమయ్య జిల్లానే నిదర్శనమని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం చర్యలతో అక్కడ భూగర్భ జలాలు 8.5 మీటర్లు పెరిగి, పచ్చదనం



పెరిగిందన్నారు. రాష్ట్రమంతా తీవ్ర ఉష్ణోగ్రతలు ఉంటే, అన్నమయ్య జిల్లాలో ఉష్ణోగ్రతలు తగ్గాయని, పిడుగురాళ్లలో 49 డిగ్రీలు నమోదైతే, అన్నమయ్యలో 40 డిగ్రీలే ఉందని నివేదికలను ఉటంకించారు. సాగునీటి ప్రాజెక్టులపై సంకల్పంతో పనిచేస్తున్నామని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తామో క్యాలెండర్ విడుదల చేశామని చంద్రబాబు తెలిపారు. హీవా పనులు పూర్తి చేసి పూతలపట్టు మీదుగా చిత్తూరు వరకు కృష్ణా నీటిని తెస్తామని, కల్యాణి డ్యాంకు కూడా నీళ్లిస్తామని హామీ ఇచ్చారు. గాలేరు-నగరి, మల్లెమడుగు, సోమశిల-స్వర్ణముఖి లింక్ కెనాల్ వంటి ప్రాజెక్టుల పూర్తికి గడువులను ప్రకటించారు. ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే తమ లక్ష్యమని, ఆ దిశగా నిరంతరం పనిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# గొడ్డలి పార్టీతో జాగ్రత్త సుమా

## రప్పారప్పా అంటే తోక కట్ చేస్తాం
## వైసీపీకి సీఎం చంద్రబాబు హెచ్చరిక



చిత్తూరు,మే24( 'సమాజానికి గొడ్డలి పార్టీ హానికరం.. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. చిత్తూరు జిల్లా యాదమర్రిలో ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో సీఎం మాట్లాడారు. రప్పారప్పా రంకెలు.. జంతు రక్తంతో కటౌట్లకు అభిషేకాలా..సీబీఎన్ దగ్గర తోక జాడిస్తే.. ప్రజాహితం కోసం తోక కట్ చేస్తానని హెచ్చరించారు. గొడ్డలి పార్టీ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి, ప్రజాస్వామ్యంలో ఆ పార్టీకి చోటులేదని సీఎం అన్నారు. అభివృద్ధి సంక్షేమంతో పాటు ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ ఇవ్వాలి. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రోజుకొక నాటకమాడుతున్నారు. అసత్య ప్రచారాలతో రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు. కోడి కత్తి, గులకరాయి నాటకాలు గుర్తున్నాయి కదా? దళిత యువకుడు సుబ్రమణ్యాన్ని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వారికి సన్మానాలా? కుటుంబ బంధాలపై గొడ్డలి వేటు.. తల్లి, చెల్లికి ఆస్తులివ్వకుండా వేధించారు. తల్లి, చెల్లికి న్యాయం చేయలేని వారు.. ప్రజలను ఏం చూస్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారు. నేను ప్రజల సేవకుణ్ణి.. పెత్తందారు కాదు. నిరంతరం పనిచేసి పేదల రుణం తీర్చుకుంటా. ప్రజల ఆస్తులు, ప్రాణాలకు రక్షణ కల్పించింది. ఎన్డీయే కూటమి అని సీఎం అన్నారు. జగన్ నంగనాచిలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్ నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలేనని విమర్శించారు. మాజీ మంత్రి వివేకా హత్యకేసులో తనపై దుష్ప్రచారం చేశారని ఆగ్రహించారు. బాబాయ్ హత్యలో తనపై నారాసుర రక్త చరిత్ర అని ప్రచారం చేశారని దుయ్యబట్టారు. డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంను చంపిన ఎమ్మెల్సీ అనంతబాబుకు.. జగన్ సన్మానం చేశారని సెటైర్లు గుప్పించారు. తల్లి, చెల్లిని చూడనివారు ప్రజలకు మంచి చేస్తారా..? అని ప్రశ్నించారు. ఏపీ అభివృద్ధిని చూసి గొడ్డలి పార్టీ ఓర్వలేకపోతోందని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. అమరావతిపై గొడ్డలి వేటు వేసిన వ్యక్తి జగన్‌రెడ్డి అని విమర్శించారు. అసత్య ప్రచారాలతో జగన్ అండ్ కో లబ్ది పొందాలని చూస్తున్నారని ఫైర్ అయ్యారు. కోడి కత్తి, గులకరాయి నాటకాలు గుర్తున్నాయి కదా? అని ప్రశ్నించారు. కులమతాల మధ్య చిచ్చుపెట్టి రోజుకో నాటకమాడుతున్నారని విమర్శించారు. జగన్ అధికార దాహానికి తల్లి, చెల్లి అతీతం కాదని అన్నారు.హిందూ ధర్మం, దేవాలయాలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు పాస్టర్లతో డ్రామాలు చేయిస్తున్నారని ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు. రప్పా.. రప్పా అని జగన్ కటౌట్లకు జంతువుల రక్తం చల్లుతున్నారని విమర్శించారు. తన దగ్గర తోకజాడిస్తే కట్ చేస్తా.. ఇక్కడుంది 1995 నాటి సిబిఎన్ అని ప్రస్తావించారు. జగన్.. ముందు నీ ఇంట్లో సమస్యలు చూసుకోవాలని హితవు పలికారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. గొడ్డలి పార్టీ బుద్ధి మారట్లేదని ఆగ్రహించారు. ప్రజాస్వామ్యంలో గొడ్డలి పార్టీకి చోటు లేదని చెప్పుకొచ్చారు. సమాజానికి గొడ్డలి పార్టీ హానికరమని.. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్ అని పేర్కొన్నారు.

# ప్రధాని మోడీతో రామ్మోహన్ కుటుంబం భేటీ

## జీవితాంతం గుర్తుండి పోయే
## మధుర క్షణం అంటూ పోస్ట్

న్యూఢిల్లీ,మే24(శ్రీచక్ర) కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం కుటుంబంతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి తల్లి ప్రధాన మంత్రికి మొక్కను బహుకరించారు. కుటుంబంతో కలిసి ప్రధాని మోదీని కలవటంపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఎక్స్‌లో ఓ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. ఆ పోస్టులో.. 'ఈ రోజు మా కుటుంబానికి జీవితాంతం గుర్తుండిపోయే ఓ భావోద్వేగ క్షణం. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కుటుంబ సమేతంగా కలిసే అదృష్టం కలగడం ఎంతో ఆనందంగా, గర్వంగా భావిస్తున్నాను'.. ఆయన అసాధారణ వ్యక్తిత్వం, ఆప్యాయత మా కుటుంబంలోని మూడు తరాలను ఒకేలా ఆకట్టుకుంది. ప్రజల హృదయాల్లో ఆయన ఎందుకు అపారమైన ఆదరణ పొందారో ఆ క్షణంలో మరింత



స్పష్టంగా తెలిసింది. ప్రత్యేకంగా.. 'ఏక్ పేడ్ మా కే నామ్' అనే మహత్తర ఆలోచనకు ప్రేరణగా నా తల్లి ప్రధానమంత్రికి మొక్కను బహుకరించడం మా కుటుంబానికి ఎంతో మధురమైన, గర్వకారణమైన క్షణంగా నిలిచిపోతుంది. ఆయన చూపిన ప్రేమ, ఆప్యాయత, ఆశీస్సులకు మేమెప్పటికీ కృతజ్ఞులమే. మాతో గడిపిన అమూల్యమైన సమయానికి వారికి హృదయపూర్వక ధన్యవాదాలు' అని అన్నారు.

# ప్రభుత్వ విప్ పదవికి అరవ శ్రీధర్ రాజీనామా

## పవన్ ఆదేశాలతోనే అంటూ ప్రచారం

అమరావతి,మే24 రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ విప్ పదవికి శ్రీధర్ రాజీనామా చేశారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మీద ఇటీవలి కాలంలో పలు ఆరోపణలు వచ్చాయి. ముఖ్యంగా ఓ వివాహిత మహిళ అరవ శ్రీధర్ మీద చేసిన ఆరోపణలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపాయి. దీనిపై జనసేన విచారణ కమిటీని ఏర్పాటు చేయగా.. అరవ శ్రీధర్ తన వివరణ కూడా తెలియజేశారు. అయితే ఆ తర్వాత కూడా బాధితురాలు మరిన్ని వీడియోలు విడుదల చేయటం.. వివిధ అంశాలలో అరవ శ్రీధర్ మీద ఆరోపణలు రావటంతో ఆయన ప్రభుత్వ విప్ పదవికి రాజీనామా చేసినట్లు సమాచారం. ఈ మేరకు డిప్యూటీ సిఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , పోలవరం ఎమ్మెల్మే చిర్రి బాలరాజుతో పవన్ కళ్యాణ్ శనివారం సమావేశమైనట్లు తెలిసింది. ఈ సందర్భంగా తమపై వస్తున్న ఆరోపణలపై ఇద్దరు ఎమ్మెల్యేలు తమ వివరణ వినిపించినట్లు సమాచారం. పదవికి రాజీనామా పత్రాన్ని అందచేశారు. వ్యక్తిగత కారణాలతో విప్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు అరవ శ్రీధర్ తెలిపారు.

# జగన్ కుటుంబ రాజకీయం అందరికీ తెలిసిందే

## ఇప్పుడేమో అహింసావాదిలా పోజులు కొడుతున్నాడు
## వారు ఎన్ని హత్యలు చేశారో రాయలసీమ గడపగడపకూ తెలుసు
## జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి,మే24 ): గొడ్డలి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కొత్తగా తాను చాలా అమాయకుణ్ణి, అహింసావాదిని అంటూ మాట్లాడుతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ చురకలు వేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ పూర్వీకుల చరిత్ర, ఆయన చరిత్ర ఏంటి అనేది ప్రపంచంలో అందరికీ తెలుసన్నారు. ఎన్ని దారుణాలు చేశారో, ఎన్ని హత్యలు చేశారో రాయలసీమలో ఏ గడపని అడిగినా చెప్తారని అన్నారు. రాజారెడ్డి రాజ్యాంగం గురించి ఎవరిని అడిగినా కథలు కథలుగా చెప్తారని వ్యాఖ్యానించారు. అటువంటి రాజారెడ్డి పోలికలు తనకొచ్చాయని చెప్పుకున్న వ్యక్తి జగన్ అంటూ దుయ్యబట్టారు. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు చేసిన అరాచకాలు కళ్లారా చూశామని మంత్రి అన్నారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని.. తన వ్యాపారానికి అడ్డుగా ఉన్న ప్రతి ఒక్కరినీ హతమార్చారని జగన్‌పై మంత్రి ఆరోపణలు గుప్పించారు. పరిటాల రవితో సహా ఎంతోమందిని విషయంలో ఏమైందో అందరికీ తెలుసన్నారు. 'తల్లిని తరిమేశాడు.. చెల్లిని ఆస్తి కోసం తరిమేశాడు.. అతని వ్యక్తిత్వం అలాంటిది' అంటూ వ్యాఖ్యానించారు. బాబాయ్ హత్య కేసుపై సీబీఐ వచ్చి ఎంక్వైరీ చేస్తుంటే.. తన పార్టీ ఎంపీని కాపాడేందుకు సీబీఐ అధికారులపైనే దాడి చేసి తరిమేశారని మండిపడ్డారు. వైఎస్ సునీత ఆవేదన కనిపించటం లేదా అని మంత్రి ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా చేసిన ఐదేళ్లలో బాబాయ్‌ను హత్య చేసిన వ్యక్తిని కనుక్కోలేకపోయారా అని నిలదీశారు.

# భద్రత, వాణిజ్య,సాంకేతిక రంగాల్లో సహకారం

## అమెరికాకు భారత్ కీలక భాగస్వామి
## ప్రధాని మోడీతో అమెరికా విదేశాంగ మంత్రి రూబియో చర్చలు

న్యూఢిల్లీ,మే24(శ్రీచక్ర) భద్రత, వాణిజ్యం, సాంకేతిక రంగాలలో అమెరికా-భారత్ సహకారాన్ని మరింతగా పెంపొందించే మార్గాలపై ప్రధాని మోదీతో చర్చించినట్లు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. తమ దేశానికి భారత్ ఓ కీలక భాగస్వామి అన్నారు. అమెరికా-భారత్ మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలపడుతున్నాయని.. భారతీయ కంపెనీలు తమ దేశంలో 20 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని తెలిపారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు చేరుకున్న మార్కో రూబియో ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. వైట్‌హౌస్‌ను సందర్శించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తరఫున ఆయన మోదీని ఆహ్వానించారు. సేవాతీర్థ్ లో దాదాపు గంటకు పైగా ప్రధానితో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భారత్‌కు ముడి చమురు సరఫరా చేయడానికి తమ దేశం సిద్ధంగా ఉందన్నారు. అదే సమయంలో ప్రపంచ ఇంధన మార్కెట్‌ను తన ఆధీనంలోకి తీసుకోవడానికి ఇరాన్ చేస్తున్న ప్రయత్నాలను తాము ఎప్పటికీ అంగీకరించబోమన్నారు. ప్రధాని మోదీకి, ట్రంప్‌నకు మధ్య మంచి స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని రూబియో అన్నారు. వారిద్దరూ కేవలం తాత్కాలిక ప్రయోజనాల గురించే కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలపైనా దృష్టిపెడతారని పేర్కొన్నారు.

# సంపాదకీయం

## మళ్లీ తెరపైకి డీలిమిటేషన్...

నియోజకవర్గాల పునర్విభజనపై చిదంబరం చేసిన ట్వీట్‌పై స్పందించిన ఏపీ మంత్రి నారా లోకేష్‌కు.. తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. రాజ్యాంగ సంబంధిత ఆందోళనలకు రాజకీయ నాటకాలతో కాదు, రాజ్యాంగబద్ధమైన సమాధానాలతోనే స్పందించాలని చురకలు అంటించారు. దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గకుండా రాజ్యాంగబద్ధమైన హామీ ఉండాలని గతంలో చంద్రబాబు చెప్పిన రక్షణ ఎక్కడ అంటూ లోకేష్‌ను పొంగులేటి ప్రశ్నించారు. కొన్ని నెలలుగా దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పి.చిదంబరం.. తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ మధ్య ఎక్స్‌లో మాటల యుద్ధం జరుగుతోంది. ఈ క్రమంలోనే చిదంబరం చేసిన ట్వీట్‌కు స్పందిస్తూ.. నారా లోకేష్ చేసిన ట్వీట్‌కు తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇచ్చారు. రాజ్యాంగ అంశాలకు రాజకీయాలతో కాకుండా.. రాజ్యాంగబద్ధంగానే స్పందించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా నారా లోకేష్‌కు సమాధానంగా సుదీర్ఘంగా ట్వీట్ చేశారు. అందులో కొన్ని గణాంకాలతో కూడిన ఫోటోను కూడా జత చేశారు.ప్రియమైన లోకేష్ గారు అంటూ ట్వీట్‌ను మొదలుపెట్టిన మంత్రి పొంగులేటి.. డీలిమిటేషన్ బిల్లు-2026లో దామాషా లెక్కల ప్రకారం సీట్ల పెంపునకు సంబంధించిన చట్టబద్ధ హామీ ఎందుకు లేదని ప్రశ్నించారు. చట్టంలో ఎలాంటి రక్షణ కల్పించకుండా బీజేపీ నాయకుల మాటలను మాత్రమే దక్షిణాది రాష్ట్రాలు ఎందుకు నమ్మాలని నిలదీశారు. ఎన్నో ఏళ్ల హామీలు, భరోసాలతో చివరికి మోసపోయిన తర్వాత కూడా.. కేవలం మాటలనే దక్షిణాది ప్రజలు ఎలా విశ్వసిస్తారని పేర్కొన్నారు.జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ ప్రక్రియ జరుగుతుందని ఈ బిల్లులో స్పష్టంగా పేర్కొన్నారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఈ రకంగా డీలిమిటేషన్ ప్రక్రియను అమలు చేస్తే లోక్‌సభలో తెలంగాణ వాటా ప్రస్తుతం 3.13 శాతం ఉండగా.. అది సుమారు 2.85 శాతానికి కు పడిపోయే అవకాశం ఉందని తెలిపారు. దీంతో తెలంగాణ 2, 3 లోక్‌సభ సీట్లను కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ వాటా 4.6 శాతం నుంచి సుమారు 4.1 శాతానికి తగ్గి.. 4, 5 సీట్లు కోల్పోయే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. సమర్థవంతంగా జనాభా నియంత్రణను అమలు చేసిన రాష్ట్రాలకే ఈ పరిస్థితి ఎదురవుతోందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు.ఇదే అంశంపై కాంగ్రెస్ పార్టీతో పాటు దక్షిణాది ప్రజలు కూడా పదేపదే ఆందోళన వ్యక్తం చేస్తున్నారని.. కానీ మీరు మాత్రం ఆ సమస్యను కావాలనే విస్మరిస్తున్నారని లోకేష్‌కు గుర్తు చేశారు. ప్రస్తుతం అనధికారికంగా చర్చిస్తున్న 50 శాతం సీట్ల పెంపు మోడల్ అమలు చేసినా.. ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య అసమానతలు మరింత పెరుగుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో లోక్‌సభ స్థానాలు 80 నుంచి 120కు పెరిగితే.. తెలంగాణలో 17 నుంచి 26కు.. ఏపీలో 25 నుంచి 38కు మాత్రమే పెరుగుతాయని తెలిపారు. దీంతో యూపీ-తెలంగాణ మధ్య ప్రస్తుతం ఉన్న 63 సీట్ల తేడా 94 సీట్లకు పెరుగుతుందని గుర్తు చేశారు. ఇక యూపీ-ఏపీ మధ్య వ్యత్యాసం 55 నుంచి 82 సీట్లకు చేరుతుందని తెలిపారు. ఇలా చేయడం వల్ల ఉత్తరాది రాష్ట్రాలకు పార్లమెంట్‌లో మరింత రాజకీయ ఆధిపత్యం లభిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.అదే 50 శాతం పెంపు మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేస్తే.. దక్షిణాదిన ఉన్న 5 రాష్ట్రాలకు కలిపి సుమారు 66 మాత్రమే అదనపు సీట్లు వస్తాయని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గణాంకాలు వెల్లడించారు. అదే సమయంలో ఉత్తరాదిన మరీ ముఖ్యంగా హిందీ బెల్ట్ రాష్ట్రాలకు దాదాపు 142 అదనపు సీట్లు లభిస్తాయని.. ఈ పెరుగుతున్న అసమానతే అసలు సమస్య అని తెలిపారు. జనాభా నియంత్రణ, మెరుగైన పాలన, ఆర్థికాభివృద్ధి, దేశ ఆర్థిక వ్యవస్థకు అధికంగా సహకరించినందుకు దక్షిణాది రాష్ట్రాలను శిక్షించకూడదని పొంగులేటి పేర్కొన్నారు.ఐదు దక్షిణాది రాష్ట్రాలు కలిపి దేశ జీడీపీలో సుమారు 31 శాతం నుంచి 33 శాతం వరకు వాటా కల్పిస్తున్నాయని.. కేంద్ర ప్రభుత్వ ఖజానాకు కూడా అధికంగా ఆదాయాన్ని అందిస్తున్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. అయినప్పటికీ కేంద్రం నుంచి రాష్ట్రాలకు లభిస్తున్న కేటాయింపులు తక్కువగా ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ తప్పనిసరి అయితే.. ప్రాతినిధ్యాన్ని కేవలం జనాభా ఆధారంగా మాత్రమే నిర్ణయించకూడదని.. ఆర్థిక సహకారం, అభివృద్ధి సూచికలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న 24 శాతం స్థానంలో.. దక్షిణాది రాష్ట్రాల జీడీపీ వాటాకు అనుగుణంగా లోక్‌సభలో కనీసం 33 శాతం ప్రాతినిధ్యం కల్పించాలని పొంగులేటి డిమాండ్ చేశారుదక్షిణాది రాష్ట్రాలను రాజకీయంగా పక్కనబెట్టడం కాదని.. న్యాయమైన ప్రాతినిధ్యం లభించాలని తేల్చి చెప్పారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ ప్రభుత్వాలతో సంపూర్ణ ఏకాభిప్రాయం వచ్చిన తర్వాతే డీలిమిటేషన్ ప్రక్రియపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా 2001లో చంద్రబాబు నాయుడు.. దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని రక్షించేందుకు చట్టంలో రాజ్యాంగబద్ధమైన హామీ ఉండాలని తేల్చి చెప్పారని.. అది కూడా కేవలం మాటల భరోసాలు సరిపోవని స్వయంగా ఆయనే చెప్పారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు.


# రూ14.67 కోట్ల తో 150 పడకల విశ్రాం సదన్ నిర్మాణం కు భూమి పూజ నిర్వహణ

**కర్నూలు సర్వజన ఆసుపత్రి అభివృద్ధి నా ధ్యేయం**

**రాష్ట్రంలో మూడవ స్థానంలో ఉన్న ఆసుపత్రిని మొదటి స్థానానికి తీసుకువెళ్లే దానికి కృషి చేస్తున్నాం**

**పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ గుప్త**





కర్నూలు , మే 23 (శ్రీచక్ర): కర్నూలు సర్వజన ఆసుపత్రి అభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తున్నామని విశ్రాం సదన్ భూమి పూజ సందర్భంగా పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి భరత్ గుప్తా పేర్కొన్నారు. శనివారం ఉదయం కర్నూలు సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో రోగుల సహాయకుల నివాసం నిమిత్తం 14.67 కోట్ల రూపాయలతో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటి నిధుల ద్వారా నిర్మించతలపెట్టిన భవన భూమి పూజ కార్యక్రమం లో మంత్రి టి జి భరత్ గుప్త ,పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీ రామ మోహన్ బుర్రా , పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత మరియు అధికారులు పాల్గొన్నారు. భూమి పూజ , శిలాఫలకం ఆవిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి మంత్రి భరత్ గుప్త మాట్లాడుతూ కర్నూలు సర్వజన ఆసుపత్రి అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని , కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పించి మూడవ స్థానంలో ఉన్న ఆసుపత్రిని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టాలన్న సంకల్పం తో కృషి చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఇపుడు అన్ని సౌకర్యాలతో విశ్రాం సదన్ నిర్మాణానికి పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వారిని ఒప్పించడం జరిగిందని తెలిపారు. అన్ని విధాల అనుమతులు ఉన్నందున భవన నిర్మాణం పది నెలలలో పూర్తి చేసే విధంగా కృషి చేయాలని భారత ప్రభుత్వ సంస్థ నేషనల్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ వారిని మంత్రి కోరారు. ఈ ఆసుపత్రిలో నిష్ణాతులైన వైద్యులు మరియు మంచి సౌకర్యాలు ఉండడం వలన ఆంధ్ర ప్రదేశ్ ప్రజలే కాకుండా తెలంగాణ , కర్ణాటక రాష్ట్రాలనుండి అధిక సంఖ్యలో వైద్యం కొరకు వస్తారని వారికి ఈ భవనం చాలా ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి వలన క్యాన్సర్ ఆసుపత్రి చక్కగా పనిచేయడం వలన ప్రస్తుతం ఉండవలసిన 160 రోగుల కంటే ఎక్కువ మంది వైద్యం పొందుతున్నారు అని తెలిపారు. కావున పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వారు ఇంకా ఎక్కువ నిధులు సమకూర్చి ఆసుపత్రికి కావలసిన సదుపాయాలు కల్పించవలసిందిగా కోరుతూ సంస్థకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ భవనం అందుబాటులోకి వచ్చిన తర్వాత ఈ భవన పరిసరాలు కూడా ఎల్లపుడు పరిశుభ్రంగా ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని , ఇక్కడికి వచ్చి ఉండే వారిని కూడా బాధ్యతగా వ్యవహరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీ రామ మోహన్ బుర్రా మాట్లాడుతూ మా సంస్థ ఇప్పటివరకు దాదాపు 100 కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్ లో కార్పొరేట్ సోషియాల్ రెస్పాన్స్ బిలిటీ క్రింద వివిధ అభివృద్ధి పనులకు కేటాయించడం జరిగిందని, కర్నూలులో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సిటీ స్కాన్ కొరకు నిధులు కేటాయించామని ఇప్పుడు విశ్రాం సదన్ కొరకు రూ 14.67 కోట్ల నిధులు వెచ్చిస్తూ ఆసుపత్రి అభివృద్ధికి దోహదపడుతున్నామని ఇంకా అవకాశం ఉంటే సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. నేను గతం లో జి.పుల్లారెడ్డి విద్యాసంస్థల పూర్వపు విద్యార్థిని అని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి మా సంస్థ ద్వారా నా వంతు సహాయం చేస్తున్నందుకు సంతోషంగా ఉందని ఈ భవన సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సభను ఉద్దేశించి పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత మాట్లాడుతూ...× ఈ భవనాన్ని వీలైనంత త్వరగా పూర్తిచేసి రాష్ట్రంలోని ఏడు జిల్లాలు , తెలంగాణ మరియు కర్ణాటక ప్రజలకు ఉపయోగపడే చర్యలు తీసుకోవాలని , గతంలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ద్వారా 6 కోట్ల 50 లక్షలు రూపాయలతో సిటీ స్కాన్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా పవర్ గ్రిడ్ కార్పొరేషన్ కు ధన్యవాదాలు తెలియజేశారు. భవన నిర్మాణం తర్వాత పారిశుద్ధ్యంలో ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1956 లో కట్టిన ఈ ఆసుపత్రి అంచలంచలుగా ప్రజాసేవలో ముందుండి మంచి పేరు సాధించిందని , ప్రతి రోజు 20 శాతం తెలంగాణ రాష్ట్రం నుండి, కర్ణాటక నుండి కూడా ప్రజలు వైద్యం కొరకు వస్తారని వారు వైద్యం కు వచ్చినప్పుడు ఉండటానికి సౌకర్యాలు లేవని తెలిపారు. కావున ఈ భవన నిర్మాణానికి 60 సెంట్లు స్థలాన్ని కేటాయించడం జరిగిందని దాని వలన పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వారు హోటల్ లాంటి భవన నిర్మాణానికి ముందుకు రావడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రి మంచి సేవలు అందించడంలో రాష్ట్రంలో మూడవ స్థానంలో కి వచ్చింది అని ఈ స్థాయికి రావడానికి మంత్రి టీజీ భరత్ కృషి చాలా ఉన్నదని , రాష్ట్రంలో మొదటి స్థానానికి చేరుకోవడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.సమావేశం అనంతరం మంత్రి చేతులు మీదుగా పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ సిబ్బంది కి సన్మానం చేశారు. స్నేహ శ్రీ వెల్ఫేర్ సొసైటీ వారి సౌజన్యంతో 6 లక్షల 35 వేల రూపాయల విలువ చేసే బ్యాటరీ తో నడిచే స్ట్రక్చర్ వాహనాన్ని క్యాన్సర్ ఆసుపత్రి రోగులకు అవసరమైన సేవల నిమిత్తం మంత్రి , ఎమ్మెల్యే , పవర్ గ్రిడ్ కార్పొరేషన్ అధికారుల చేతుల మీదుగా ప్రారంభించి క్యాన్సర్ ఆసుపత్రి అధికారులకు అందించడం జరిగింది. ఈ భూమి పూజ కార్యక్రమానికి జి జి హెచ్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు , మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ , పవర్ గ్రిడ్ కార్పొరేషన్ కు చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దోమన్ యాదవ్ , చీఫ్ జిఎం సంజీవ్ కుమార్ సింగ్ , సిఎస్ఆర్ హెడ్ అఖిలేష్ పాఠక్ , జి పి పయశీ , ప్రవీణ్ కుమార్,అరుణ్ కుమార్,బి బి రత్, వెంకట్, టి ఎస్ సి రావు , సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ ప్రవీణ్ , బైసాని పద్మజ , సాయి ప్రదీప్ , సోమిశెట్టి శ్రీకాంత్ , డిసిహెచ్ఎస్ప్రూల్లా , ఏపీ ఎమ్మెఐడిసి ఎస్ఈ ఇంద్ర మొదలగువారు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల వారీగా బీసీ రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించేందుకు వివరాల పరిశీలన

**డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా**






కర్నూలు, మే 23 (శ్రీచక్ర): రాజ్యాంగ నిబంధనలు, సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం బీసీ రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించేందుకు అవసరమైన అంచనా వేయడం కోసం డెడికేటెడ్ కమిషన్ కృషి చేస్తోందని చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా తెలిపారు. శనివారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో గ్రామీణ, పట్టణ ప్రాంత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ ల అంశం పై కుల సంఘాలు, సామాజిక సంస్థలు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజల నుండి డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు కేటాయించాల్సిన రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించడం కోసం జిల్లాల పర్యటన చేపట్టామన్నారు. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న జనాభా గణాంకాలు, గత ఎన్నికల్లో బీసీల ప్రాతినిధ్యం, ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర సమాచారాన్ని సేకరిస్తున్నామని చైర్మన్ తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు నిర్ణయించే ప్రక్రియలో ఖచ్చితమైన జనాభా అంచనా అత్యంత కీలకమని డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ పేర్కొన్నారు. బీసీల జనాభా అంచనాకు కమిషన్ రెండు ప్రధాన అంశాలను పరిశీలిస్తోందన్నారు. ఒకటి బీసీల సామాజిక వెనుకబాటు, రెండవది వారి జనాభా శాతం అని చైర్మన్ వివరించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు వంటి ప్రతి ఎన్నికల యూనిట్‌లో ఎంత శాతం స్థానాలు బీసీలకు రిజర్వ్ చేయాలనే విషయంపై కమిషన్ సిఫారసులు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రస్తుతం జరుగుతున్న సర్వేల నాణ్యత, ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమన్నారు. ఇంతకుముందు నిర్వహించిన కుల గణనతో పాటు ప్రస్తుతం జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ఆధారంగా వివరాలను పరిశీలిస్తున్నామన్నారు. సర్వే పూర్తి శాతంపై కాకుండా, అందులోని డేటా ఖచ్చితత్వం మరియు నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చైర్మన్ అధికారులను ఆదేశించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే 99 శాతం సర్వే పూర్తయింది అనేది మాత్రమే ముఖ్యం కాదని, 99 శాతం ఖచ్చితత్వం కూడా ఉండాలన్నారు. అప్పుడు మాత్రమే ఆ డేటాను కమిషన్ విశ్వసనీయంగా ఉపయోగించుకోగలదని చైర్మన్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమయానికి నిర్వహించడం రాష్ట్రానికి అత్యంత కీలకం అన్నారు. 16వ ఆర్థిక సంఘం గ్రాంట్ల విడుదలకు ఎన్నికలు తప్పనిసరి అన్నారు. బీసీ జనాభా, రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ సమగ్ర పరిశీలన చేస్తోందన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం బీసీల జనాభా, రిజర్వేషన్ శాతాలపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక సమర్పించిన తర్వాత మాత్రమే ఎన్నికల ప్రక్రియ ముందుకు వెళ్లగలదన్నారు. ప్రతి యూనిట్‌కు సంబంధించిన బీసీ జనాభా శాతం, రిజర్వేషన్ పరిమితులపై కమిషన్ సమగ్ర అధ్యయనం చేయాల్సి ఉంటుందన్నారు. సర్వే ద్వారా వచ్చిన డేటాను కమిషన్ గణాంకపరంగా విశ్లేషించాల్సి ఉంటుందని, దాని ఖచ్చితత్వం, స్థిరత్వం, విశ్వసనీయతను క్రాస్ చెక్ చేయాల్సి ఉంటుందని చైర్మన్ పేర్కొన్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో అమలులో ఉన్న రిజర్వేషన్ శాతాలు, కులాల వారీ వివరాలను కూడా పరిశీలిస్తున్నామని చైర్మన్ తెలిపారు. జిల్లాల నుంచి అందిన వివరాలు పద్ధతిగా, సమగ్రంగా అందుతున్నాయని, జిల్లా యంత్రాంగం సమర్థంగా పని చేస్తోందని చైర్మన్ అభినందించారు. ప్రజల అభిప్రాయాలను పారదర్శకంగా పరిశీలిస్తున్నామని కమిషన్ ప్రతినిధి తెలిపారు. జనాభా వివరాలు, ఓటర్ల సంఖ్య, బీసీ ఓటర్ల నిష్పత్తి వంటి అంశాలను పరిశీలిస్తూ సంబంధిత వివరాలను క్రాస్ చెక్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చైర్మన్ పేర్కొన్నారు. కుల సంఘాల ప్రతినిధులు వ్యక్తం చేస్తున్న సమస్యలను ఓపికగా విని, వాటిలో కమిషన్ పరిధిలో ఉన్న అంశాలను నమోదు చేసి పరిశీలిస్తున్నామని తెలిపారు. కమిషన్ పరిధిలోకి నేరుగా రాని అంశాలు వచ్చినప్పటికీ, ప్రజల వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకునే దిశగా వాటిని కూడా రికార్డులో పొందుపరుస్తున్నామన్నారు. ప్రజల సమస్యలు, డిమాండ్లను స్వయంగా విన్నప్పుడే వాస్తవ పరిస్థితులు పూర్తిగా అర్థమవుతాయని పేర్కొంటూ, అందరితో సంప్రదింపులు జరుపుతూ పారదర్శక విధానంలో కమిషన్ పని కొనసాగుతోందన్నారు. బీసీలకు సంబంధించిన సమగ్ర, ఖచ్చితమైన డేటాను అందించాలని చైర్మన్ అధికారులకు సూచించారు. వివిధ ప్రభుత్వ పథకాలలో బీసీల కవరేజీపై సమగ్ర సమాచారం అవసరమని చైర్మన్ పేర్కొన్నారు. ముఖ్యంగా బీసీలు ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నారు, వారి విద్యా స్థాయి, సామాజిక? ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయనే విషయాలపై గుణాత్మక నివేదిక (క్వాలిటేటివ్ రిపోర్ట్) కూడా ఉపయోగకరంగా ఉంటుందని చైర్మన్ అభిప్రాయపడ్డారు. జిల్లాలో విద్యాపరమైన సమస్యలు, విద్యార్థుల డ్రాపౌట్స్ (బడి మానివేత) వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ విషయాలకు సంబంధించిన పూర్తి స్థాయి నివేదికను సమర్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ 1987 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రాజీవ్ రంజన్ మిశ్రా ఆంధ్రప్రదేశ్?తెలంగాణ క్యాడర్‌లో వివిధ కీలక శాఖల్లో విశిష్ట సేవలు అందించారని తెలిపారు. ముఖ్యంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (ఓండజఆ), హౌసింగ్, ఇరిగేషన్ వంటి ప్రధాన విభాగాల్లో కీలక బాధ్యతలు నిర్వహించడంతో పాటు, ఎస్సీ వర్గీకరణ ప్రక్రియలో కూడా ఆయన విశేష పాత్ర పోషించారన్నారు. ప్రస్తుతం ఏపీ డెడికేటెడ్ కమిటీ చైర్‌పర్సన్‌గా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ, బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్యా మరియు వెనుకబాటుతననీ పరిస్థితులపై సమగ్ర అధ్యయనం నిర్వహిస్తున్నారని తెలిపారు.. కర్నూలు జిల్లా పరిపాలనా నిర్మాణం, జనాభా గణాంకాలు, బీసీ వర్గాల ప్రాతినిధ్యం వంటి అంశాలపై కమిటీకి సమగ్ర వివరాలు అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మూడు రెవెన్యూ డివిజన్లు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు పాణ్యం నియోజకవర్గం సంబంధించిన రెండు మండలాలు ఉన్నాయని, జిల్లాలో 27 మండలాలు, 484 గ్రామపంచాయతీలు, 472 రెవెన్యూ గ్రామాలు, 672 స్వర్ణ గ్రామాలు/వార్డులు ఉన్నాయన్నారు. అదే విధంగా ఒక మున్సిపల్ కార్పొరేషన్, రెండు మున్సిపాలిటీలు, ఒక నగర పంచాయతీ కలిపి మొత్తం నాలుగు అర్బన్ లోకల్ బాడీలు ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో అక్షరాస్యత శాతం 59.89 కాగా, బీసీల అక్షరాస్యత 64.98 శాతంగా నమోదైందన్నారు. అర్బన్ జనాభా 32 శాతం, గ్రామీణ జనాభా 67 శాతం, జనసాంద్రత ప్రతి చదరపు కిలోమీటరుకు 296 మంది, లింగ నిష్పత్తి 990గా ఉందని తెలిపారు. జిల్లాలో బీసీ వర్గాల జనాభా సుమారు 50 నుండి 60 శాతం వరకు ఉందని వివరించారు. ఒక ఎంపీ, ముగ్గురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు, ఒక మేయర్, నలుగురు చైర్‌పర్సన్లు, 13 జడ్పీటీసీలు, 256 ఎంపీటీసీలు, 14 ఎంపీపీలు, 78 వార్డు సభ్యులు/కౌన్సిలర్లు, 286 మంది సర్పంచులు కలిపి మొత్తం 657 మంది బీసీ ప్రజాప్రతినిధులు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ముఖ్యంగా వాల్మీకి బోయ, ముస్లిం షేక్, కురుబ, యాదవ, దూదేకుల, గౌడ, రజక, వడ్డే తదితర బీసీ వర్గాలు అధికంగా నివసిస్తున్నాయని కలెక్టర్ వివరించారు. అనంతరం కుల సంఘాలు, సామాజిక సంస్థలు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజల నుండి డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ విన్నతులను స్వీకరించారు. సమావేశంలో డెడికేటెడ్ కమిషన్ సెక్రెటరీ రాజు, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా పరిషత్ సీఈఓ రమణ రెడ్డి, సిపిఓ భారతి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, డిపిఓ భాస్కర్, సర్వ శిక్ష అభియాన్ పీవో లోక్ రాజ్, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగి రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి ప్రసూన, డి సి ఎం ఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, రజక కార్పొరేషన్ చైర్ పర్సన్ సావిత్రి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, ఉప్పర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాద్, కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్బయ్య, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన పొదుపుకు జిల్లా అధికారుల సమిష్టి ప్రయాణం

**"వన్ మంత్ - ఫోర్ విజిట్"లో బస్సుల వినియోగంతో వినూత్న సందేశం×ప్రజల్లో ఇంధన పొదుపుపై అవగాహన పెంపే లక్ష్యం : కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల, మే 23 (శ్రీచక్ర): ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమాన్ని ఆదర్శవంతంగా అమలు చేస్తూ జిల్లా అధికారులు సమిష్టిగా బస్సుల్లో ప్రయాణించడం ద్వారా వినూత్న సందేశాన్ని ప్రజలకు అందించారు. శనివారం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, వివిధ శాఖల జిల్లా అధికారులు నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ ఆవరణ నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సూచనల మేరకు ప్రతి ఒక్కరిలో ఇంధన పొదుపుపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రజలకు సందేశం ఇచ్చే ముందు అధికారులే ఆచరణలో చూపించాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా, డివిజనల్, నియోజ కవర్గ మరియు మండల స్థాయి అధికారులు తమ తమ వ్యక్తిగత వాహనాలలో కాకుండా, సమిష్టిగా మూడు బస్సుల్లో ప్రయాణించేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. ఇకపై "వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమం కింద ఏ నియోజకవర్గానికి వెళ్లినా ఇదే విధానాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సంయుక్త తనిఖీలు, సమావేశాలు లేదా పర్యటనల సందర్భాల్లో పలువురు అధికారులు విడివిడిగా వాహనాలు వినియోగించకుండా ఒకే వాహనంలో ప్రయాణించడం ద్వారా ఇంధన వినియోగాన్ని గణనీయంగా తగ్గించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ చర్యల ద్వారా ప్రజల్లో కూడా ఇంధన పొదుపుపై మరింత అవగాహన పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అవసరమైతే తప్ప అనవసర ప్రయాణాలను తగ్గించాలని, ముఖ్యంగా సెలవు దినాల్లో వాహనాల వినియోగాన్ని పరిమితం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరూ అవసరమైన మేరకే ఇంధనాన్ని వినియోగిస్తూ వృథా ఖర్చులను తగ్గించుకునే దిశగా ముందుకు రావాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు.


# పీసీడ పీఎన్డీటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, మే 23 (శ్రీచక్ర): జిల్లాలో పీసీడ పీఎన్డీటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లో పీసీడ పీఎన్డీటీ కి సంబంధించిన జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం అని నిబంధనలు ఉల్లంఘించే కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్కానింగ్ సెంటర్లపై నిరంతర నిఘా ఉంచాలని, గర్భస్థ పిండలింగ నిర్ధారణ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు.. తదనంతరం జిల్లా స్థాయి సలహా కమిటీ 17 కొత్త స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్లకు, 20 స్కానింగ్ కేంద్రాల రెన్యువల్ కు ఆమోదం తెలిపిందన్నారు. అలాగే కమిటీ 7 స్కానింగ్ కేంద్రాల రద్దుకు, 6 దరఖాస్తులను తిరస్కరించేందుకు ఆమోదం తెలిపినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో 7వ అదనపు జిల్లా జడ్జి లక్ష్మి రాజ్యం, డిఎంహెచ్ఓ డా.కామేశ్వర ప్రసాద్, ఎన్జీఓ ప్రతినిధి డా.బాలమద్దయ్య, ప్రోగ్రామ్ కన్సల్టెంట్ సుమలత, డెమో ప్రకాష్, డిప్యూటీ డెమో షఫీ ఉన్నిష తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు చైతన్య వేదిక అభినందన పత్రం అందుకున్న తిరుమూరు. మురళి

కోట : మే 23 (శ్రీ చక్ర):కోట మండలం కొత్తపట్నం పంచాయతీ కి చెందిన టీడీపీ కోట మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుమూరు.మురళి టీడీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు యాదవ్ చేతుల మీదుగా శనివారం మంగళగిరిలో తెలుగు చైతన్య వేదిక అభినందన పత్రం అందుకున్నారు.తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జిల శిక్షణా కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమూరు. మురళికి తెలుగు చైతన్య వేదిక అభినందన పత్రం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో పలువురు మురళి కి శుభాకాంక్షలు తెలియజేశారు.



# కలెక్టరేట్ ప్రాంగణం పరిశుభ్రంగా, సుందరంగా, ప్రజలకు అనుకూలంగా ఉండాలి

**కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**




కర్నూలు, మే 23 (శ్రీచక్ర): కలెక్టరేట్ ప్రాంగణం పరిశుభ్రంగా, సుందరంగా, ప్రజలకు అనుకూలంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ కాంప్లెక్స్ ఆవరణంలో పరిశుభ్రత, పార్కింగ్ నిర్వహణ, గ్రీనరీ అభివృద్ధి, బ్యూటిఫికేషన్ , ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు, భవనాల నిర్వహణ తదితర అంశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టరేట్ పరిసర ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ సంబంధి,త అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..కలెక్టరేట్ ప్రభుత్వ పరిపాలనకు ప్రతిబింబంగా ఉండే ప్రధాన కేంద్ర కాబట్టి, కార్యాలయ ప్రాంగణం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా,ప్రజలకుఅనుకూలంగాఉండేలా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఆవరణలో సుందరీకరణ చర్యలు చేపట్టి, అన్ని విభాగాల్లో యూనిఫామ్ విధానంలో గ్రీనరీ పెంపొందించాలని సూచించారు. మొక్కల పెంపకం, పచ్చదనం సంరక్షణ, పూల మొక్కల ఏర్పాటు వంటి. చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి విభాగం పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా నిరంతరం పరిశుభ్రత చర్యలు కొనసాగించాలని ఆదేశించారు. కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో వాహనాల పార్కింగ్‌ను క్రమబద్ధీకరించి, అధికారులు, సిబ్బంది, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక పార్కింగ్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అనధికార పార్కింగ్‌ను నియంత్రిస్తూ రాకపోకలకు ఆటంకం కలగకుండా చూడాలని చెప్పారు. అదేవిధంగా కలెక్టరేట్‌కు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల సౌకర్యార్థం అవసరమైన ప్రాంతాల్లో బెంచీలు సంఖ్య పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు వేచి ఉండే సమయంలో ఇబ్బందులు పడకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రజలకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ప్రతి శాఖ బాధ్యతగా భావించాలని తెలిపారు. భవనాల వద్ద ఉన్న చిన్నచిన్న మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని, పాడైన ప్రాంతాలను సరిచేసి కార్యాలయ వాతావరణాన్ని మెరుగుపరచాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాల్లో నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి శాఖ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, పచ్చదనాన్ని మరింత పెంపొందించి ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగస్తులు పనిచేయడానికి కూడా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలపై మంచి అభిప్రాయం కలిగేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, ఆర్ అండ్ బి సూపర్డెంట్ ఇంజనీర్ మహేశ్వర్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేదు

**"వన్ మంత్ - ఫోర్ విజిట్"లో వచ్చిన ప్రతి పిటిషన్‌పై వేగవంతమైన చర్యలు**
**బాధ్యతారాహిత్యానికి కఠిన చర్యలు తప్పవు**
**ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, మౌలిక సదుపాయాల సమస్యలపై ప్రత్యేక దృష్టి:జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



ఆళ్లగడ్డ, మే 23 (శ్రీచక్ర): ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుండి నేరుగా వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, "వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి స్వీకరించిన వినతులు, ఫిర్యాదులపై అధికారులు వేగవంతంగా స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రెండో వారం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందన్నారు. గత వారం స్వీకరించిన 586 పిటిషన్లను అదే రోజు స్కాన్ చేసి సంబంధిత అధికారులకు పంపించి, వాటిపై సమగ్రంగా సమీక్ష నిర్వహించామని తెలిపారు. దాదాపు అన్ని పిటిషన్లపై ఫీల్డ్ స్థాయిలో పరిశీలనలు పూర్తయ్యాయని, పెండింగ్‌లో ఉన్న వాటిని ఈ వారంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వారం కూడా 500కు పైగా వినతులు స్వీకరించామని, వాటిలో ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రహదారులు, కల్వర్టులు, బ్రిడ్జిలు, హౌసింగ్ బిల్లులు, సదరం సర్టిఫికెట్లు, రెవెన్యూ సంబంధిత సమస్యలు అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. హౌసింగ్ ఫర్ ఆల్' పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. ఇటీవల విడుదలైన మెమో ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 1.5 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 1 సెంట్ స్థలాన్ని లేఅవుట్లలో స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్న అర్హులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పట్టాలు అందజేయాలని తహసిల్దార్లకు సూచించారు. కొత్తగా వచ్చే ప్రతి దరఖాస్తును సచివాలయాల ద్వారా స్వీకరించి అర్హతను నిర్ధారిం చిన తర్వాత మాత్రమే పరిష్కార ప్రక్రియ పూర్తి చేయాలని, "సచివాలయంలో దరఖాస్తు పెట్టుకోండి" అంటూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. "సైట్ ఓపెన్ కాలేదు", "తర్వాత పెడతాం" వంటి కారణాలతో దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తప్పుగా మార్క్ అయిన పిటిషన్లను సంబంధిత అధికారులకు ఫార్వర్డ్ చేసే అవకాశం ఉన్నప్పటికీ, నిర్లక్ష్యంగా రిజెక్ట్ చేసే చర్యలు సహించబోమన్నారు. గతంలో కొన్ని బాధ్యతారాహిత్యపు సమాధానాలు తన దృష్టికి వచ్చాయని, ఇకపై ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఫైనాన్షియల్ అంశాలకు సంబంధించిన పిటిషన్లను సంబంధిత జిల్లా అధికారుల ద్వారా కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని, అవసరమైన నిధులను ఎన్ఆర్ఈజీఎస్, డీఎంఎఫ్ లేదా శాఖల నిధుల ద్వారా సమకూర్చే అంశాన్ని స్పష్టంగా పేర్కొనాలని కలెక్టర్ సూచించారు. నిధులు అందుబాటులో లేని పక్షంలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపే అంశాన్ని కూడా నివేదికల్లో స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. కేవలం అంచనాలు సిద్ధం చేసి ఫైళ్లను పంపడం వల్ల ప్రయోజనం లేదని, సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలను సమగ్రంగా తెలియజేయాలని వాటర్ రిసోర్సెస్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పట్ల బాధ్యతతో, చిత్తశుద్ధితో వ్యవహరించాలని, అసంబద్ధమైన సమాధానాలు అంగీకరించబోమని స్పష్టం చేశారు. కోర్టు వ్యవహారాలు లేదా చట్టపరమైన అంశాలకు సంబంధించిన కేసుల్లోనూ ప్రజలకు సమయానుకూల సమాచారం అందించి నమ్మకం కల్పించాలని సూచించారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ, గత వారం నిర్వహించిన స్పందన కార్యక్రమం వల్ల ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని నాలుగు వారాలకే పరిమితం చేయకుండా నిరంతరం కొనసాగిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. కేవలం ఫైళ్లను ఒక శాఖ నుండి మరో శాఖకు పంపించడం కాకుండా పనులు పూర్తయ్యేలా అధికారులు బాధ్యత వహించాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో వివిధ శాఖల పనితీరుపై సమీక్షలు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో గృహ నిర్మాణ బిల్లులకు సంబంధించి రూ.49 కోట్ల మేర పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారని, ఇలాంటి ఆర్థిక సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులతో చర్చించి నిధుల విడుదలకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ నహా అన్ని శాఖల అధికారులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.×ప్రత్యేక వీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన వినతులు×దొర్నిపాడు మండలం రామచంద్రపురం–ఫాంవల్లి గ్రామానికి చెందిన రాళ్లబండి హరికృష్ణ తన సర్వే నంబర్ 476/1/2లోని సుమారు 3.60 సెంట్ల వ్యవసాయం కారణంగా ప్రభావితమైందని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. కాలువ పూడిక తొలగించి నష్టాన్ని అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామానికి చెందిన కాల్వ సుబ్బమ్మ కుటుంబ ఆర్థిక పరిస్థితిని వివరించి జీవనోపాధికి వితంతు పింఛన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి అందజేశారు .ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడ నిర్మాణం, క్రీడా మైదానం అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

# స్వచ్ఛ కర్నూలు నగర నిర్మాణంలో ప్రజల సహకారం అవసరం

**'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని ప్రారంభోత్సవంలో కలెక్టర్‌డా.ఏ.సిరి**
**నాలుగు వారాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యాచరణ అమలు**
**తడి-పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని ప్రజలకు పిలుపు**






కర్నూలు, మే 23 (శ్రీచక్ర): కర్నూలు నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడంలో ప్రజల సహకారం అవసరం అని జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిణి డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని శనివారం నగరంలోని వినాయక ఘాట్ వద్ద నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. మున్సిపల్ కార్మికులు, విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి కే.సీ. కెనాల్‌లో అలాగే ఒడ్డున స్వచ్ఛత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛతను ప్రజల సహకారంతోనే మెరుగుపర్చవచ్చని, ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాలను కూడా బాధ్యతగా పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వడం ద్వారా వ్యర్థాల నిర్వహణ సులభమవుతుందని తెలిపారు. నగరంలోని 52 వార్డుల్లో సోర్స్ సెగ్రిగేషన్‌ను మరింత బలోపేతం చేస్తున్నామని, ప్లాస్టిక్, ఈ–వేస్ట్, సి ఢ డి వ్యర్థాలు వంటి చెత్తను ప్రత్యేకంగా సేకరించే విధంగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. త్వరలో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. కే.సీ. కెనాల్ పరిసరాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు, పూడికతీత పనులు చేపడుతున్నామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానాలు విధించడమే కాకుండా అవసరమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగర ప్రజలు స్వచ్ఛతను బాధ్యతగా తీసుకొని కార్యక్రమానికి సహకరించాలని కోరారు. కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నాలుగు వారాల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు. మొదటి వారంలో రోడ్లు, జంక్షన్లు, రెడ్ మరియు యెల్లో స్పాట్ల శుభ్రత పనులు చేపడతామని, రెండో వారంలో కాలువలు, డ్రైన్లు, వీధుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. మూడో వారంలో వ్యర్థాల వర్గీకరణపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, మార్కెట్లు, వాణిజ్య ప్రాంతాల్లో ప్రత్యేక శుభ్రత చర్యలు నిర్వహిస్తామని తెలిపారు. నాలుగో వారంలో ప్రజా మరుగుదొడ్లు, చెత్త నిర్వహణ వ్యవస్థల మెరుగుదలతో పాటు ఇంటింటికీ చెత్త సేకరణను మరింత బలోపేతం చేస్తామని వివరించారు. కార్యక్రమంలో డిఎన్‌డివో భూపతిరాజు, అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎస్ఈ రమణమూర్తి, ఆర్వోలు స్వర్ణలత, వాజిద్, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ వై.వి. వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గతంలో మంత్రాలయంలో రాక్షస రాజ్యం నడిచింది

**-కర్నూలు అర్బన్ డెవలప్ మెంట్ అర్థిటీ ని నెంబర్ వన్ చేయడమే నా లక్ష్యం :కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు**



మంత్రాలయం, మే 23,(శ్రీచక్ర) : లాడ్జి యాజమానులు గతంలో ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ఒకవేళ చల్లించిన ఇక్కడ వాళ్ళు అ డబ్బు ను దోచేసి మంత్రాలయం లో రాక్షస రాజ్యం నడివించారని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం మండల కేంద్రమైన మంత్రాలయం లోని జీపియస్ లాడ్జి లో విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ ఎవరైనా లాడ్జ్ యజమానులు రెగ్యులరైజ్ చేసుకోవాలంటే త్వరగా ఎల్లారెస లో నమోదు చేసుకోవాలన్నారు. కూడా అనుమతి కోసం రెండు జిల్లా (కర్నూలు , నంద్యాల) కలిపి 3600 దరఖాస్తులు వచ్చాయన్నారు. కొంతమంది ఎలాంటి అనుమతులు లేకుండా ఇళ్ళు కట్టుకున్నా వారు బియస్పి కింద దరఖాస్తు చేసుకున్న వారికి అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. మంత్రాలయం లో లాడ్జి , హోం స్టే నిర్మాణాలు జరిగాయని అప్పట్లో కుడా అనుమతి లేకుండా నిర్మించి , ప్రభుత్వం ఆదాయానికి గండి కొట్టారని , నేను 20 సార్లు మంత్రాలయం లో పర్యాటించి కూడా అనుమతి తప్పనిసరి తీసుకోవాలని సూచించడం జరిగిందని ,ఇప్పుడు మంత్రాలయం లో ప్రతి ఒక్కరు కుడా అనుమతి పొంది లాడ్జి నిర్మాణాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. దీంతో కర్నూలు అర్బన్ డెవలప్ మెంట్ అర్థిటీ కి ఆదాయం వచ్చిందన్నారు. ఈ ఆదాయం తో ఆదోని , అలూరు , పత్తికొండ , నంద్యాల , బనగానపల్లె నియోజవర్గాలకు దాదాపు రూ. 30 కోట్ల నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మిగనూరు నియోజవర్గంలోని బనవాసి గ్రామంలో ప్రభుత్వం 110 ఎకరాలు కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ ఆర్థిటీ అధ్వర్యంలో కొత్త ప్లాటు వేయడం జరుగుతుందని , ఆన్లైన్లో ఈ ప్లాట్లు విక్రయాలు జరుగుతుందని , దీని వల్ల ప్రభుత్వానికి దాదాపు 10 కోట్ల ఆదాయం వస్తుందన్నారు.

# మంత్రాలయం బస్టాండ్‌ను సందర్శించిన ఆర్టీసీ ఈడీ



మంత్రాలయం , మే 23,(శ్రీచక్ర) ; నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని ఆర్టీసీ బస్టాండ్ ను ఈడీ బ్రహ్మానంద రెడ్డి శనివారం సందర్శించారు. బస్టాండ్‌లోని తాగునీటి వసతి, మరుగుదొడ్లు, భక్తుల విశ్రాంతి ప్రదేశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. మంత్రాలయానికి వచ్చే వేలాది మంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. బస్టాండ్ లో పరిశుభ్రత పాటించాలని, తాగునీరు నిరంతరం అందుబాటులో ఉంచాలని, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని ఈడీ స్పష్టం చేశారు. భక్తులకు మెరుగైన సేవలు అందించడమే ఆర్టీసీ లక్ష్యమని, ఇందులో ఎటువంటి అలసత్వం వహించవద్దని సిబ్బందికి సూచించారు.అనంతరం ఆర్‌ఎం శ్రీనివాసులు, ఎమ్మిగనూరు డిపో మేనేజర్ మద్దిలేటి నాయుడుతో కలిసి బస్టాండ్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు

# డబ్బులు మూడింతలు చేస్తామని మోసం చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**కెమికల్ ట్రిక్‌తో ప్రజలను మోసం చేస్తున్న నిందితుడిని పట్టుకున్న క్రిష్ణగిరి పోలీసులు**

కర్నూలు, మే 23 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా బేలగల్ మండలం ప్యాతోలి గ్రామానికి చెందిన గొల్ల వెంకటేష్ అనే వ్యక్తి లక్ష రూపాయలు తీసుకుని, వాటిని మూడింతలు చేసి మూడు లక్షలు ఇస్తానని చెప్పి ఓ వ్యక్తిని మోసం చేసి పరారీలో తిరుగుతున్నాడు.మోసపోయిన బాధితుడు క్రిష్ణగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా మోసం చేసిన వెంకటేష్ అనే వ్యక్తినిఈ 22 తేదీన వెల్దుర్తి గ్రామం శివారులో పోలీసులు అరెస్టు చేశారు.నిందితుడు కొన్ని కెమికల్స్ ఉపయోగించి సాధారణ నోట్లను నల్లగా మార్చి, వాటిని ప్రత్యేక పద్ధతిలో కెమికల్‌తో కడిగితే అసలు నోట్లుగా మారుతాయని ప్రజలను నమ్మిస్తూ మోసం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నల్లటి కాగితాలను ఇచ్చి, కెమికల్ పేరుతో సాధారణ నీళ్లు అందించేవాడని పేర్కొన్నారు.బాధితుడు వాటిని కడిగినా నగదుగా మారకపోవడంతో తాను మోసపోయానని గుర్తించి, వెంకటేష్ ఆచూకీ తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.అరెస్టు సమయంలో నిందితుడి వద్ద నుండి కొన్ని నల్లటి కాగితాలు, నల్లగా మార్చిన సాధారణ నోటు, నగదు రూ.2 లక్షలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అనంతరం నిందితుడిని రిమాండ్ నిమిత్తం డోన్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచినట్లు తెలిపారు.ప్రజలు ఇలాంటి డబ్బులు రెట్టింపు చేస్తామనే మోసపూరిత ట్రిక్స్‌ను నమ్మి మోసపోవద్దని వెల్దుర్తి సీఐ యుగంధర్ హెచ్చరించారు.ఈ కేసును విజయవంతంగా దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్టు చేసిన పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్యని, వెల్దుర్తి సీఐ యుగంధర్ ని, క్రిష్ణగిరి ఎస్సై కృష్ణమూర్తిని మరియు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించారు.




# ఆకస్మికంగా టిఫిన్ సెంటర్ ల పై దాడులు



కోట : మే 23 (శ్రీ చక్ర):కోట మండలంలోని విద్యానగర్ లో ఉన్న పలు టిఫిన్ సెంటర్ల ను జిల్లాస్థాయి ఫుడ్ ఇన్స్పెక్టర్లు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి విద్యానగర్లో రెండు టిఫిన్ సెంటర్లను క్షుణ్ణంగా పరిశీలించి పలు రకాల ఆహార పదార్థాలను పరిశీలించారు.స్టేట్ బ్యాంక్ పక్కనే ఉన్న ఓ టిఫిన్ సెంటర్ పై కేసు నమోదు చేసి జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని ఫుడ్ సేఫ్టీ అధికారి మద్దిలేటి తెలిపారు. అనంతరం ఎస్ ఎల్ టిఫిన్ సెంటర్ ను కూడా తనిఖీ చేశారు.స్టేట్ బ్యాంక్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన సమ్మోసా దుకాణంను పరిశీలించారు.అనంతరం ఫుడ్ సేఫ్టీ అధికారి మద్దిలేటి మాట్లాడుతూ ప్రజలు తీసుకునే ఆహార పదార్థాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని,నిల్వ ఉండే పదార్థాలు లేదా అపరిశుభ్రంగా ఉండే టిఫిన్ ను ప్రజలకు అందుబాటులో ఉంటే బాధితులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా గూడూరు నేషనల్ హైవే పక్కనే ఉన్న పలు హోటళ్లను కూడా తనిఖీ చేసామని గుర్తు చేశారు.ఈ తనిఖీలలో ఆహార భద్రత శాఖ తరపున అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జి. వెంకటేశ్వరరావు,ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఎన్.మద్దిలేటి,తూనికల కొలతల శాఖ తరపున లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ రమాదేవి, సివిల్ సప్లై శాఖ తరపున లక్ష్మీనారాయణ రెడ్డి,ఏ ఎస్ ఓ లు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత త్రై సైకిళ్లు పంపిణీ చేసిన మంత్రి డోల వీరాంజనేయు స్వామి



మార్కాపురం మే 23 (శ్రీ చక్ర)మార్కాపురం.విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయ స్వామి.విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. మార్కాపురం పట్టణంలోని సౌజన్య ఫంక్షన్ హాలులో శుక్రవారం జిల్లా లోని విభిన్న ప్రతిభావంతులకు ఉచిత మూడు చక్రాల స్కూటర్ ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం కింద 17.5 కోట్లతో 1750 మందికి వీటిని అందజేస్తున్నట్లు వివరించారు. మార్కాపురం జిల్లాలో మొదటి విడతగా మొత్తం 40 స్కూటర్లను అందజేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా 4.32 కోట్లతో దివ్యాంగుల హాస్టల్స్ ను రిపేర్ చేస్తున్నామన్నారు. విశాఖపట్నంలో 200 కోట్లతో ప్యారా స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకోబోతున్నట్లు తెలిపారు. విభిన్న ప్రతిభావంతులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు డిసబుల్ కమిషన్ ఏర్పాటు చేసినట్లు త్వరలో దీనికి పూర్తి స్థాయి అధికారులను నియమిస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో 300 విభిన్న ప్రతిభావంతుల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. ఇక ప్రతి జిల్లాలో ఒక దివ్యాంగ భవనాన్ని నిర్మిస్తామని వివరించారు. అంతేకాకుండా ప్రతి జిల్లాలో ఆటిజం సెంటర్లు ఏర్పాటు చేసి వాటికి ప్రత్యేక డాక్టర్లను నియమిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా విభిన్న ప్రతిభావంతులకు అందజేస్తున్న ఈ స్కూటర్లు వారి దైనందిక జీవితంలో మంచిగా ఉపయోగపడతాయన్నారు. అదేవిధంగా మీకు కృత్రిమ పరికరాలు సైతం అందజేయడం జరుగుతుందని మరింత విశ్వాసంతో మీరు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. విభిన్న ప్రతిభావంతులకు సమాన అవకాశాలు పొందాలని ఉద్దేశంతోనే ప్రభుత్వం ఇటువంటి మంచి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల - వయోవృద్ధుల సహాయ సంస్థ చైర్మన్ జి. నారాయణస్వామి, మార్కాపురం గిద్దలూరు, కనిగిరి ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం తెదేపా ఇన్చార్జి గూడూరు ఎరిక్షన్ బాబు, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఓ వెంకట శివరామిరెడ్డి, ఆర్డీవో ప్రభాకర్, జనసేన ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్, భాజపా జిల్లా అధ్యక్షులు కృష్ణారావు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాలలకు మహిళలకు భద్రతపై అవగాహన కల్పించిన సి ఐ అల్తాఫ్ హుస్సేన్



మార్కాపురం మే 23 ( శ్రీ చక్ర)మార్కాపురం పట్టణంలోని శ్రీ సాధన జూనియర్ కళాశాలలో బాలల మరియు మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ వై.చలమయ్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.డి. అల్తాఫ్ హుస్సేన్, టౌన్ సబ్ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ రెడ్డి పాల్గొని విద్యార్థులు, ప్రజలకు పలు సూచనలు అందించారు. పిల్లలు అపరిచితులతో మాట్లాడరాదని, తల్లిదండ్రుల అనుమతి లేకుండా ఎక్కడికీ వెళ్లకూడదని సూచించారు. స్కూల్‌కు వెళ్లే మార్గం, అత్యవసర ఫోన్ నంబర్లు గుర్తుంచుకోవాలని తెలిపారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు.మహిళలు రాత్రి వేళల్లో ప్రయాణించాల్సి వస్తే కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వాలని, ప్రయాణించే వాహనాల నంబర్లను పంచుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, పరిస్థితులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. వేధింపులు, మోసాలు ఎదురైనపుడు భయపడకుండా ఫిర్యాదు.చేయాలని.పిలుపునిచ్చారు.అదేవిధంగా మోసపూరిత కాల్స్, ఓటిపి అడిగే వారిని నమ్మకూడదని, సీసీ కెమెరాలు ఉన్న ప్రదేశాల్లో ఉండటం మంచిదని సూచించారు. బాలలపై నేరాలు, ఈవ్ టీజింగ్, సైబర్ మోసాలు వంటి ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో 112 (పోలీస్), 1098 (బాలల సహాయం), 1091, 181 (మహిళల హెల్ప్‌లైన్) నంబర్లను వినియోగించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# లాడ్జీలను తనిఖీ చేసిన పోలీసులు

మార్కాపురం మే 23 ( శ్రీ చక్ర)మార్కాపురం పట్టణంలోని అన్ని లాడ్జీలలో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించబడినవి.ఇటీవల.చడ్డి.గ్యాంగ్.సంచరిస్తున్నదనే సమాచారంతో పట్టణ శివార్లలో గుడారాలు వేసుకుని సంచరిస్తున్న అనుమానితులను ప్రశ్నించడం జరిగింది. వారి వివరాలను సేకరించి, అనుమానాస్పద కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయబడింది.ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు పలు జాగ్రత్తలు సూచించారు.ప్రజలు పాటించవలసిన జాగ్రత్తలు: రాత్రి సమయాల్లో ఇళ్ల తలుపులు, కిటికీలు బిగించి పెట్టుకోవాలి.అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం.ఇవ్వాలి.అపరిచితులను ఇంట్లోకి అనుమతించకూడదు.నగదు, బంగారు ఆభరణాలు భద్రంగా ఉంచుకోవాలి. కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది. రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండి, పొరుగువారితో సమన్వయం కలిగి ఉండాలి. ఒంటరిగా ఉన్న వృద్ధులు, మహిళల ఇళ్లపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.ఎలాంటి అనుమానాస్పద వాహనాలు లేదా వ్యక్తులు కనిపించిన వెంటనే డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం అందించాలి.ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నారని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు




# పారాక్వాట్ డైక్లోరైడ్ వినియోగంపై నిషేధం



కోట : మే 23 (శ్రీ చక్ర):పారాక్వాట్ డై క్లోరైడ్,దాని అన్ని ఫార్ములేషన్ లపై అమ్మకం,పంపిణీ వినియోగంపై తాత్కాలికంగా నిషేధించబడిందని స్థానిక మండల వ్యవసాయ శాఖ అధికారి ఎమ్.సుచంద్ర ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా శనివారం మండల వ్యవసాయ అధికారి సుచేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ పారాక్వాట్ డైక్లోరైడ్ విషపూరితమైనదని,విష ప్రయోగం జరిగి చాలామంది మరణించే పరిస్థితిలు నెలకొన్నాయని,ఇటీవల కాలంలో విషపూరిత కారణంగా ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిషేధించడం జరిగిందన్నారు. అదేవిధంగా మనుషుల ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని,దీనికి ప్రత్యేకంగా ఎటువంటి ఆంటీ డోట్స్ లేదని తెలిపారు.ఈ నిషేధం ప్రచురణ తేదీ నుండి 60 రోజులపాటు అమలులో ఉంటుందని,తదుపరి దర్యాప్తు పూర్తయ్యే వరకు ఇది కొనసాగుతుంద న్నారు. అంతేకాకుండా వీటి అమ్మకం, నిల్వ,పంపిణీ ,తయారీ, వినియోగం పూర్తిగా నిషేధించబడిందన్నారు.ప్యారాక్వాట్ డైక్లోరైడ్,ఫార్ములేషన్ తయారు చేసేవారు పంపిణీదారులు,డీలర్లు, రిటైలర్లు,వినియోగదారులు ఈ నిషేధాన్ని తక్షణమే పాటించాలన్నారు.

# శ్రీ పద్మావతి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం, నారాయణవనం,వార్షిక



వరదయ్యపాలెంమే23(శ్రీ చక్ర) బ్రహ్మోత్సవములు,జరుగుతుంది, ఈ శుభ సందర్బంగా వేదపండితుల ఆశీర్వాదం తో సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం కి తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఆహ్వానం పత్రిక అందజేశారు.కార్యక్రమములు28.05.2026 – ×ధ్వజారోహణం 01-06-2026 ×గరుడసేవ04-06-2026- ×రథోత్సవం కళ్యాణోత్సవం05-06-2026 – ×చక్రస్నానం

# గోపాలరావు కాలనీలో నూతన బోర్ వెల్ ఏర్పాటు.




వరదయ్యపాలెం, మే 23:(శ్రీ చక్ర)15వ ఆర్థిక సంఘం నిధులతో వరదయ్యపాలెం పంచాయతీ, గోపాలరావు కాలనీలో నూతన బోర్ వెల్ ఏర్పాటు చేశారు.హరిజనవాడ, గోపాల్ రావు కాలనీ లలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉండటంతో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ బోర్ వేయడం జరిగిందని పంచాయతీ ఈఓ బసిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇంచార్జి పి. నిర్మల్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ బి. చంద్రబాబు, సురేష్ రెడ్డి, రమేష్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.స్థానిక ప్రజలు నూతన బోర్ వెల్ ఏర్పాటు పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ అధికారులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కర్లపూడి లో అగ్నిప్రమాదం..,మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది



కోట : మే 23 (శ్రీ చక్ర):కోట మండలంలోని కర్లపూడి గ్రామం ఎస్ సీ కాలనీ దేశమ్మ గుడి వద్ద దేవుడి మర్రి చెట్టు దగ్గర గుర్తు తెలియని వ్యక్తులు పొగ త్రాగి అటు పడవేయడంతో అగ్ని ప్రమాదం సంభవించింది.ఈ ప్రమాదంలో ఎవరకి ఎలాంటి నష్టం వాటెల్లకపోయినా ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి.కోట అగ్నిమాపక శాఖ అధికారి కే.శ్రీనివాసులు ఆధ్వర్యంలో సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని ఎంతో శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు.అగ్నిమాపక శాఖ సిబ్బంది ఎన్ ఎమ్ సిద్ధిక్,తదితర అగ్నిమాపక సిబ్బంది ఉన్నారు.

# కంభం మండలాల కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్‌మెంట్ అధ్యక్షుల నియామకం



మార్కాపురం మే 23 ( శ్రీ చక్ర)మార్కాపురం కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే కార్యక్రమంల భాగంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఈరోజు నూతన.అధ్యక్షులను.నియమించేపట్టారు.అందులో. భాగంగా.నూతనంగా నియమితులైన వారు:1.మార్కాపురం మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్‌మెంట్ అధ్యక్షులుగా× షేక్ బడే సుభాని 2. కంభం మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ.డిపార్ట్‌మెంట్.అధ్యక్షులుగా –సయ్యద్ మౌలాలిరాయవరం గ్రామానికి చెందిన షేక్ బడే సుభాని కి మార్కాపురం మండల మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా, లింగోజిపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ మౌలాలి నీ గకంభం మండల మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా నియామక పత్రాలు అందజేశారుఈ సందర్భంగా మహబూబ్ వలి ఇరువురికీ నియామక పత్రాలు అందజేశారు. మండల స్థాయిలో మైనార్టీల.సమస్యల.పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని.సూచించారు.నూతనంగా నియమితులైన అధ్యక్షులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# గోల్డ్ మైన్ తవ్వకాలకు అంతా సిద్ధం

కర్నూలు మే 23, కర్నూలు జిల్లా జొన్నగిరి గోల్డ్ మైన్ ప్రారంభానికి సిద్ధమైంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా వచ్చే నెల 27న జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రారంభిస్తారని సమాచారం. ఈ నేపథ్యంలో మంత్రి కొల్లు రవీంద్ర తాజాగా జొన్నగిరిలో పర్యటించారు. టీడీపీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన జొన్నగిరితో పాటుగా అనంతపురం జిల్లా రామగిరిలోనూ గోల్డ్ మైన్స్ ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో అక్కడ కూడా బంగారు ఉత్పత్తిని ప్రారంభించేందుకు అవకాశాలు ఉన్నాయని వార్తలు వస్తున్నాయి.కర్నూలు జిల్లా జొన్నగిరి మండలంలో దేశంలోనే తొలి ప్రైవేట్ గోల్డ్ మైన్ ప్రారంభానికి సిద్ధమైన సంగతి తెలిసిందే. జూన్ నెలలో జొన్నగిరి గోల్డ్ మైన్స్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని సీఎం చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రకటించారు. అయితే కర్నూలు జిల్లాలోనే కాకుండా రాయలసీమలోని మరో జిల్లాలో ఉన్న గోల్డ్ మైన్స్ పైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి పెట్టింది. అనంతపురం జిల్లా రామగిరిలో ఉన్న గోల్డ్ మైన్స్‌పైనా ఏపీ సర్కారు ఫోకస్ పెట్టింది. ఈ విషయాన్ని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.గత వైసీపీ ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వంలో మైనింగ్ శాఖలో రూ. 4 వేల కోట్లు అధిక రాబడి వచ్చిందన్నారు కొల్లు రవీంద్ర. జియో మైసూర్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ సంస్థ జొన్నగిరిలో బంగారు శుద్ధి, ఉత్పత్తికి సిద్ధమైందని.. ఇందుకోసం అత్యాధునిక టెక్నాలజీతో పనిచేసే యంత్రాలను ఉపయోగించనున్నట్లు తెలిపారు. జొన్నగిరిలో టన్ను మట్టి నుంచి ఒక గ్రాము బంగారం తీయవచ్చన్నారు. ప్రస్తుతం 300 మీటర్ల వరకూ తవ్వకాలు జరిగాయని.. భవిష్యత్తులో 2. కి.మీ లోతు వరకూ తవ్వకాలు జరపనున్నట్లు తెలిపారు. అనంతపురం జిల్లాలోని రామగిరిలో కూడా గోల్డ్ మైన్స్‌ను గుర్తించామని కొల్లు రవీంద్ర వివరించారుమరోవైపు రామగిరి గోల్డ్ మైన్స్ సుమారు 20 ఏళ్ల కిందట మూసేశారు. వైసీపీ ప్రభుత్వంలో గనుల్లో తవ్వకాల కోసం సంస్థలను ఎంపిక చేసే ప్రయత్నాలు జరిగాయి. అయితే ఆ తర్వాత అడుగులు ముందుకు పడలేదు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి రామగిరితో పాటుగా, రొద్దం మండలంలోని బొక్కసంపల్లి, కదిరి మండలం జౌకుల ప్రాంతాల్లో గోల్డ్ ఫీల్డ్ బ్లాకులు ఉన్నాయి.రామగిరి విషయానికి వస్తే భారత్ గోల్డ్ మైన్ అనే కంపెనీ 1984లో తవ్వకాలు జరిపింది. 2001లో ఆపేసింది. ఏటా 124 కిలోల బంగారం ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో పనులు ప్రారంభించినప్పటికీ.. వివిధ కారణాలతో ఆపేశారు. అయితే బంగారానికి ప్రస్తుతం మార్కెట్లో ఉన్న డిమాండ్.. దిగుమతులపై కాకుండా సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలనే ఆలోచనల మధ్య.. ఇప్పుడు మళ్లీ గోల్డ్ మైనింగ్ మీద ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలిసింది.

# ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ ను సిజ్ చేయాలి

**ప్రభుత్వ అనుమతులు రాకముందే స్కూల్లు ఏర్పాటు చేసిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి**

**ఆర్ పి ఎస్ ఎఫ్, పి ఆర్ ఎస్ వై ఎఫ్**

ఎమ్మిగనూరు , ఎమ్మిగనూరు పట్టణం లో ప్రభుత్వం నిబంధనలు కు వ్యతిరేకంగా ముందస్తు అడ్మిషన్స్ నిర్వహిస్తున్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ స్కూల్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలి అని ×ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రిది, పి ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర నాయకులు రఘునాథ్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వేసవి సెలవులలో ఎటువంటి అడ్మిషన్స్ చేసుకోకూడదు అని జీవో ఇచ్చిన కూడా ఎమ్మిగనూరు లో మాత్రం నిబంధనలు బేఖతార్ చేస్తూ ముందుస్తూ అడ్మిషన్స్ చేసుకోవడమే కాకుండా డొనేషన్స్ రూపంలో వేల రూపాయలు ను తల్లితండ్రులు నుంచి నిలువ దోపిడీ చేస్తున్నారు. అలాగే స్కూల్స్ లో పనిచేసే టీచర్స్ కి అడ్మిషన్స్ టార్గెట్ లు ఇచ్చి అవి పూర్తి చేయాలి అని లేనిపక్షం లో ఉద్యోగం నుంచి తొలగిస్తామని టీచర్స్‌కు స్కూల్ యాజమాన్యలు వేధిస్తున్నారు. ఇంకా కొన్ని స్కూల్స్ కి ప్రభుత్వం నుంచి సరైన అనుమతులు రాకున్నా అప్పుడే స్కూల్స్ ని ఏర్పాటు చేసి రంగు రంగుల కరపత్రలు పంచుతు విద్యార్థులును మరియు తల్లితండ్రులు ను మోసం చేస్తున్నారు అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికి అయినా విద్య శాఖ అధికారులు స్పందించి ప్రభుత్వం నిబంధనలు ను పాటించని స్కూల్స్ పై కఠిన చర్యలు తీసుకోని సిజ్ చేయాలని వారి డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రత్యక్షంగా స్కూళ్ల ముందు ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# వర్గాలు... గ్రూపులు యుద్ధాతద్ధం

నెల్లూరు మే 23,నెల్లూరులో జరగాల్సిన టీడీపీ మహానాడు ప్రధాని మోదీ ఇచ్చిన పొదుపు చర్యల్లో భాగంగా క్యాన్సిల్ అయిపోయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అదే మహానాడును హైబ్రిడ్ పద్ధతుల్లో మంగళగిరిలోని టిడిపి ప్రధాన కార్యాలయంలో తక్కువ మంది సభ్యులతో జరుపబోతున్నారు. మరీ విపరీతమైన ఆర్భాటాలు లేకుండా ఈసారి మహానాడు జరగబోతోంది. అంతా ఓకే కానీ నెల్లూరులో జరగాల్సిన మహానాడు క్యాన్సిల్ కావడం మాత్రం అక్కడ టిడిపిలో నెలకొన్న వర్గ పోరును పరిష్కరించే ఛాన్స్ లేకుండా చేసింది అనే వాదన వినబడుతోంది.

నెల్లూరు టీడీపీలో ఎవరి వర్గం వారిదే..!

చిన్న చిన్న సమస్యలు ఉన్నా కూటమి రాష్ట్రవ్యాప్తంగా బలంగానే ఉంది. కొన్నిచోట్ల టిడిపి జనసేన నేతల మధ్య ఇగో ప్రాబ్లమ్స్ ఉన్నప్పటికీ చెయ్యి దాటిపోయి పరిస్థితి అయితే లేదు. కానీ నెల్లూరులో పరిస్థితి వేరు. అక్కడ టీడీపీ నేతల్లోనే సామరస్యం చాలా తక్కువ. కారణం చాలా శక్తివంతమైన లీడర్లందరూ ఆ జిల్లాలోనే ఉండడం. మంత్రి నారాయణ, కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి, అనం ఫ్యామిలీ, వేమూరి కుటుంబం, సోమిరెడ్డి ఇలా బలమైన లీడర్లు అందరూ అక్కడే ఉండడం కూటమి అబ్స్ ల్యూట్ మెజారిటీలో ఉండడంతో అక్కడ పైచేయి కోసం ఎవరికి వారు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

జిల్లాపై పట్టు కోసం ప్రయత్నిస్తున్న నేతలు

పి. నారాయణ- మంత్రి

ఆనం రామనారాయణ రెడ్డి ఫ్యామిలి

కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబం

సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

నేతల మధ్య ఉన్న విభేదాల కారణంగా వారి వారి అనుచరుల ముద్రతో కుర్ర కారు చేస్తున్న హల్చల్ సోషల్ మీడియా పోస్టుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఎప్పటికీ సీఎం చంద్రబాబు దీనిపై దృష్టి పెట్టి ఒకటికి రెండుసార్లు వార్నింగ్ ఇచ్చారు. గతంలో నెల్లూరులో పదికి పది సీట్లు సాధించిన వైసిపి 2024 ఎన్నికల్లో పూర్తిగా దెబ్బతింది. దీన్ని దృష్టిలో పెట్టుకునే వచ్చే ఎన్నికల్లో తమకు అలాంటి పరిస్థితి రాకుండా ఉండటం కోసం టిడిపి అధిష్టానం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ముందుగా స్థానిక అగ్రనేతల మధ్య విభేదాలకు చెక్ పెట్టడం కోసం, నేతల మధ్య సామరస్యం తేవడం కోసం మహానాడును శ్రీకాకుళం నుంచి నెల్లూరుకి షిఫ్ట్ చేశారు అనే ప్రచారం ఉంది.మహానాడు ఏర్పాట్లలో కచ్చితంగా అక్కడ స్థానిక నేతలు అందరూ కలిసి పనిచేయాల్సిన పరిస్థితి ఉంటుంది కాబట్టి వారందరినీ ఒకే తాటిపైకి తేవడానికి ఇదో మంచి అవకాశం అని టిడిపి అధిష్టానం భావించింది. కానీ ఇప్పుడు సడన్‌గా మహానాడుని మంగళగిరికి షిఫ్ట్ చేయాల్సిన పరిస్థితి రావడంతో టోటల్ సీన్ మారిపోయింది.

లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక జరుగుతోన్న తొలిమహానాడు

టిడిపిలో నాయకత్వ మార్పు నెమ్మదిగా జరుగుతున్న పరిస్థితి ఇప్పుడు నెలకొంది. ఒక్కో విభాగం నారా లోకేష్ టీమ్ చేతిలోకి వచ్చేస్తోంది. ఇప్పుడాయన ఏకంగా వర్కింగ్ ప్రెసిడెంట్ స్థాయికి చేరుకున్నారు. అందుకే ఈసారి జరిగే మహానాడు సూపర్ సక్సెస్ కావాలని టిడిపి ప్లాన్ చేసింది. గతంలో జరిగిన కడప మహానాడులో ఏకంగా 5 లక్షల మందితో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈసారి ఆ రికార్డు బద్దలు కొట్టాలని భావించింది టిడిపి .అందుకే మహానాడును నెల్లూరుని వేదికగా ఎంచుకుంది. కీలక నేతలు అందరూ అక్కడే ఉండడంతో సభ సక్సెస్ చేయడం ఈజీ అలానే వారి మధ్య ఉన్న విభేదాలను తొలగించడమూ ఈజీ అని టిడిపి అధిష్టానం అనుకుంది. కానీ మోదీ పొదుపు పిలుపు కారణంగా మహానాడు నెల్లూరు నుంచి మంగళగిరికి షిఫ్ట్ కావడంతో ఆ ప్లాన్ వర్కౌట్ కాలేదు. మరి నెల్లూరులో సీనియర్ నేతల మధ్య నెలకొన్న వర్గ పోరును టిడిపి ఎలా పరిష్కరిస్తుందో చూడాలి.

తెలుగుదేశం పార్టీ వార్షిక పండుగ మహానాడు నిర్వహణపై ఆ పార్టీ అగ్రనాయకత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ ఏడాది మే 27, 28 తేదీల్లో నిర్వహించనున్న మహానాడు-2026 ను స్త్రీ శక్తి థీమ్‌తో చేపట్టాలని గురువారం జరిగిన టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశంలో నిర్ణయించారు. ఇంధన పొదుపు కారణంగా ఆధునిక సాంకేతికతను జోడిస్తూ ఈ సమావేశాన్ని పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ పద్ధతిలో నిర్వహించారు. పార్టీ ఆవిర్భావం నుండి మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్న తెలుగుదేశం పార్టీ, ఈసారి మహానాడును పూర్తిగా మహిళా శక్తిని ప్రతిఫలించేలా నిర్వహించాలని నిర్ణయించింది. వర్చువల్‌గా జరిగిన పొలిట్ బ్యూరో భేటీలో సీఎం చంద్రబాబు టీడీపీ హయాంలో మహిళలకు కల్పించిన ఆస్తి హక్కు, రాజకీయ ప్రాతినిధ్యం , ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాల్లో మహిళల భాగస్వామ్యాన్ని ప్రధానంగా చర్చించాలని సూచించారు. మహానాడు వేదికపై జరిగే ప్రసంగాలు, ప్రదర్శనలు కూడా మహిళా సాధికారతను చాటిచెప్పేలా ఉండాలని ఆదేశించారు.ఈ మహానాడులో చర్చించి ఆమోదించడానికి మొత్తం 20 తీర్మానాలను పొలిట్ బ్యూరో ఖరారు చేసింది. వీటిలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 10, తెలంగాణకు సంబంధించి 4, అండమాన్ నికోబార్‌కు 1 తీర్మానం ఉండగా.. మరో 4 ఉమ్మడి తీర్మానాలను ప్రవేశపెట్టనున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై ఒక కీలక రాజకీయ తీర్మానం చేపట్టనున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, వస్తున్న పెట్టుబడులు , ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ తీర్మానాలు ఉండనున్నాయి. ఇంధన పొదుపు , పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన మన దేశం-మన బాధ్యత కార్యక్రమంపై మహానాడులో ప్రత్యేకంగా చర్చించనున్నారు. పొలిట్ బ్యూరో సమావేశాన్ని వర్చువల్‌గా నిర్వహించడం ద్వారా తామే స్వయంగా పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టామని చంద్రబాబు గుర్తు చేశారు. అలాగే, గత ప్రభుత్వ అరాచకాలను, ప్రస్తుత ప్రభుత్వ పారదర్శకతను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. నవతరం కార్యకర్తలకు ఎన్టీఆర్ సిద్ధాంతాలు, పార్టీ చరిత్ర తెలిసేలా ప్రత్యేక ప్రెజెంటేషన్లు ఇవ్వనున్నారు.మహానాడును కేవలం వేదికకే పరిమితం చేయకుండా, రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని పొలిట్ బ్యూరో నిర్ణయించింది. రెండు రోజుల ముందు నుంచే ప్రతి ఇంటిపై టీడీపీ జెండా ఎగరేయాలని, అన్ని క్లస్టర్ల పరిధిలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి మహానాడును ప్రారంభించాలని పిలుపునిచ్చారు.

# తెరపై శ్యామల

విజయవాడ మే 23, (న్యూస్ పల్స్) శ్యామల పేరు కొన్ని నెలలుగా రాజకీయాల్లో ఎక్కువ, టాలీవుడ్ ఇండస్ట్రీలో తక్కువ వినబడుతోంది. ఈ మధ్య కాలంలో నటన వైపు కన్నెత్తి చూడలేదు. యాంకరింగ్, యాక్టింగ్ అనేది చేయలేదు. అటువంటి శ్యామల సినిమాలో ప్రత్యక్షం అయ్యారు. దాంతో మళ్ళీ టాలీవుడ్‌లో రీ ఎంట్రీ ఇస్తున్నారా? అనే సందేహం కలుగుతోంది. ఇంతకీ, శ్యామల ఏ సినిమా చేశారు? ఆమెది రీ ఎంట్రీ అనుకోవాలా? అసలు విషయం ఏమిటి? అనేది చూస్తే...మే 22, 2026న 'రమణీ కళ్యాణం' విడుదలైంది. ఆ సినిమాలో హీరో సూర్య వశిష్ట స్నేహితుడిగా శ్రీనివాసరెడ్డి కనిపించారు. ఆయన భార్య పాత్రలో, ప్రేమ పెళ్లి చేసుకున్న మహిళగా శ్యామలకనిపించారు. ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే... ఈ సినిమా ఇప్పటిది కాదు. మినిమమ్ మూడేళ్ళ క్రితం చేసిన సినిమా అని టాక్. విడుదల ఆలస్యం అయ్యింది. దాంతో శ్యామల తెరపై కనిపించింది. అంతే కానీ... ఆవిడ రీ ఎంట్రీ ఏమీ కాదు. విచిత్రం ఏమిటంటే... ట్రైలర్‌లో కూడా ఆవిడని చూపించలేదు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు శ్యామల. ఆ పార్టీలో ఆవిడ 2019లో చేరినా... ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు నుంచి యాక్టివ్ అయ్యారు. అప్పటి నుంచి ఫిల్మ్ ఈవెంట్లలో తక్కువ... పొలిటికల్ ప్రెస్‌మీట్లలో ఎక్కువ కనిపించారు. ఇప్పుడు ఆ ప్రెస్ మీట్స్ కూడా పెట్టడం లేదు.వైసీపీ శ్యామలను పక్కన పెట్టిందని, అందువల్ల తాడేపల్లి కార్యాలయంలో ఆవిడ ప్రెస్ మీట్లు నిర్వహించడం లేదని రాజకీయ వర్గాల్లో వినబడుతోంది. అటువంటిది ఏమీ లేదని తాను వైసీపీలో ఉన్నానని శ్యామల సోషల్ మీడియా 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. అంతే కానీ వైసీపీ ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టలేదు. అందుకని, 'రమణీ కళ్యాణం'లో కనిపించిన తర్వాత మళ్ళీ సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇస్తున్నారేమో అని కొందరికి సందేహం కలిగింది. అసలు మ్యాటర్ ఏమిటంటే... ఆ సినిమా శ్యామల గతంలో నటించినది. వైసీపీలోకి వెళ్లి గతంలో రాజకీయ విమర్శలు చేసిన పలువురు ఆర్టిస్టులు మళ్ళీ సినిమాల్లోకి కనిపించడానికి ఎక్కువ సమయం పట్టింది. నటుడు అలీ సైతం తనను ఐదేళ్లు వాడుకుని వదిలేశారన్నట్టు మాట్లాడారు.

కొంప ముంచిన హోమ్ మంత్రి ఆశ

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఏ నేతకు ఎప్పుడు ప్రాధాన్యం లభిస్తుందో.. ఎప్పుడు లభించదో తెలియని పరిస్థితి. అధినేతకు తగ్గట్టు వ్యవహరించకపోతే ఆ పార్టీలో చాన్స్ ఉండదు. స్వయంగా నిర్ణయాలు తీసుకుని మాట్లాడుతామంటే కుదరదు. కచ్చితంగా స్క్రిప్ట్ ప్రకారం మాట్లాడాలి. లేకుంటే మాత్రం సైడ్ చేయడం ఖాయం. ఇప్పుడు యాంకర్ శ్యామల పరిస్థితి కూడా అదే. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాయిస్ వినిపించి అనవసరంగా తన కెరీర్ ను ఇబ్బందుల్లో పెట్టుకున్నారు. దీంతో ఆమె పూర్తిస్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతగా మారిపోయారు. హై కమాండ్ సైతం ఆమెను అధికార ప్రతినిధిగా నియమించి గౌరవించింది. ఇక శ్యామలకు తిరుగు ఉండదు అని అంతా భావించారు. కానీ ఇప్పుడు 10 నెలలు అవుతున్నా పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టే అవకాశం లేకుండా పోతోంది. దీంతో ఆమెను పార్టీ దాదాపు సైడ్ చేసినట్టే అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.మొన్నటి ఎన్నికల ప్రచారంలో తెగ హడావిడి చేశారు శ్యామల. నియోజకవర్గాలను చుట్టేశారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత కూడా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. సెలబ్రిటీ హోదాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా ఆమెను గౌరవించారు. వివిధ జిల్లాల్లో శ్యామల పర్యటనలు కూడా చేశారు. అయితే ఇదంతా తన సొంత ఇమేజ్ అని ఆమె భావించారట. అందుకే వచ్చే ఎన్నికల్లో పోటీ.. తప్పకుండా గెలుపు.. హోం మంత్రి అవుతానంటూ ప్రకటనలు వంటివి ఆమె నుండి వచ్చాయట. ఈ విషయం హై కమాండ్ కు చేరడంతో ఆమెను పక్కన పెట్టినట్లు ప్రచారం నడుస్తోంది. గత పది నెలలుగా ఆమె కార్యాలయంలో అధికారికంగా ప్రెస్ మీట్ పెట్టిన దాఖలాలు లేవు. అయితే ఆమెను సైడ్ చేశారన్న కామెంట్స్ తో శ్యామల స్పందించారు. అటువంటిదేమీ లేదని తేల్చి చెప్పారు. ఇంత జరిగాక కూడా ఆమె పార్టీ కార్యాలయానికి వచ్చి మాట్లాడడం లేదు. ఇంకా డిజిటల్ ప్లాట్ ఫామ్ నుంచి మాట్లాడుతున్నారు. బుల్లితెరపై మెరుస్తూ వచ్చారు శ్యామల. యాంకర్ గానే కాకుండా తనకంటూ ఒక మంచి ఇమేజ్ సొంతం చేసుకున్నారు. అప్పుడప్పుడు సినిమాల్లో కూడా కనిపిస్తూ వచ్చారు. అయితే ఉన్నట్టుండి వైసిపి కార్యక్రమాల్లో పాల్గొనేవారు. వైసిపి అధికారంలో ఉండడంతో అటువైపు మొగ్గు చూపారు. ఒకవైపు టిడిపి తో పాటు జనసేనకు సినీ పరిశ్రమతో మంచి సంబంధాలు ఉన్నాయి. దీంతో శ్యామలకు అవకాశాలు సన్నగిల్లాయి. అయినా ఆమె వైసీపీ అధికారంలో ఉండడంతో.. మరోసారి ఆ పార్టీ అధికారంలోకి వస్తుందని భావించి చాలా దూకుడుగా వ్యవహరించారు. కానీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. శ్యామలపై రాజకీయ ముద్ర పడడంతో కెరీర్ పరంగా ఇబ్బందులు వచ్చాయి. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆమెను అధికార ప్రతినిధిగా నియమించింది. కానీ ఆమె వ్యవహార శైలి జగన్మోహన్ రెడ్డికి నచ్చడం లేదని తెలుస్తోంది.



# ఎట్టకేలకు ఫిలిం కార్పొరేషన్ పదవులు....

గుంటూరు, మే 23, ఏపీ ప్రభుత్వం సినిమా పదవులను ప్రకటించింది. ఏపీ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రముఖ నిర్మాత భరత్ భూషణ్, వైస్ చైర్మన్ గా దర్శకుడు మెహర్ రమేష్ పేరును ప్రకటించింది. మరో 15 మంది డైరెక్టర్లను సినీ రంగం నుంచి ఎంపిక చేసింది. కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతోంది. కానీ ఏపీఎఫ్డిసి పాలకవర్గం ఎంపికలో జాప్యం జరిగింది. మధ్యలో రకరకాల పేర్లు కూడా వినిపించాయి. ఎట్టకేలకు ప్రభుత్వం నియామకాలు చేసింది . అయితే గతంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్మాత ఏఎం రత్నం పేరును సూచించారు. అలా సూచించిన సమయంలోనే అది తన అభిప్రాయమని.. ప్రభుత్వానికి కొన్ని రకాల ఆబ్లిగేషన్స్ ఉంటాయని గుర్తు చేశారు. ఇప్పుడు అలానే జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ప్రముఖ నిర్మాత దిల్ రాజును ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించింది. ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే ఈ నియామకం జరిగింది. ఏపీలో మాత్రం జాప్యం జరిగింది.ఏపీ ఎఫ్డిసి చైర్మన్ గా నియమితులైన భరత్ భూషణ్ ప్రముఖ నిర్మాత. గాయత్రీ దేవి ఫిలిమ్స్ పేరిట సినిమా పంపిణీ రంగంలో కూడా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రచార కర్తగా తెరవెనుక సేవలు అందించారు. వైస్ చైర్మన్ గా మెహర్ రమేష్ నియమితులు కాగా ఆయన సైతం నందమూరి, మెగా కుటుంబ దర్శకుడు. వీరిద్దరి కాంబోతో ఏపీ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ అభివృద్ధి చెందుతుందని అంతా భావిస్తున్నారు. భరత్ భూషణ్ కు చిత్ర పరిశ్రమలో ఉన్న సమస్యలు తెలుసు. పైగా చిత్ర పరిశ్రమ తెలంగాణ నుంచి ఏపీకి కూడా విస్తరించాలని ఆయన భావిస్తున్నారు. మెహర్ రమేష్ కు సైతం పరిశ్రమలు 24 ఫ్రేమ్స్ పై పూర్తిస్థాయి అవగాహన ఉంది. అందరికీ న్యాయం చేస్తారని చెప్పి ఈ ఇద్దరి నియామకం జరిగిందిప్రస్తుతం చిత్ర పరిశ్రమ తెలంగాణలో మాత్రమే ఉంది. కేవలం అవుట్ డోర్ షూటింగ్లకు మాత్రమే ఏపీ పరిమితం అవుతోంది.

# ఏలూరు శ్రీకృష్ణ యాదవ్ నగర్ లో పోలీసులు తనిఖీలు

ఏలూరు,ఏలూరు 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీకృష్ణ యాదవ్ నగర్లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. శనివారం ఉదయం 05:30 గంటల నుండి 08:00 గంటల వరకు శ్రీ కృష్ణ యాదవ నగర్, సత్రంపాడు ప్రాంతంలో మెగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడినది.ఏలూరు డీఎస్పీ డి శ్రావణ్ కుమార్,

ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కే రామకృష్ణ, ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, ఎక్సైజ్ ఎస్సై గౌరీ శంకర్ ఇతర సిబ్బంది 60 మంది పాల్గొన్నారు.సరియైన పత్రాలు లేని వాహనాలు ? 18 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఒక పెండింగ్ అరెస్టు చేసారు. ఇద్దరు పాత నేరస్థులను గుర్తించారు. గంజాయి గుర్తింపు టెస్ట్ కిట్ల ద్వారా 15 మందికి పరీక్షలు నిర్వహించగా, అందులో 02 మందికి టెస్టో పాజిటివ్ వచ్చినది. సంబంధిత వారిపై తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు. ట్టబడుతున్నవి.

# పుచ్చకాయ తిన్న వెంటనే ఈ పదార్థాలు తింటే అంతే సంగతులు.. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!



వేసవి వచ్చిందంటే చాలు... దాహార్తిని తీర్చే చల్లని పుచ్చకాయ గుర్తొస్తుంది. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి, శరీరాన్ని హైడ్రేట్ చేసుకోవడానికి పుచ్చకాయ ఒక అద్భుతమైన వరం. రుచికరంగా ఉండటమే కాదు, ఈ పండులో నీటి శాతం దాదాపు 92% వరకు ఉంటుంది. విటమిన్లు ం, అ, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలకు ఇది మంచి వనరు. గుండె ఆరోగ్యానికి, చర్మ సౌందర్యానికి, కంటి చూపుకు కూడా పుచ్చకాయ ఎంతో మేలు చేస్తుంది. తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది మంచి ఎంపిక. అయితే, ఇంత ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని అనారోగ్య సమస్యలు తప్పవని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలామందికి తెలియని విషయం ఏమిటంటే, పుచ్చకాయ తిన్న వెంటనే కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ దెబ్బతిని, కడుపు సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమయ్యే పండు. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే ఇతర పదార్థాలతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో అసౌకర్యం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. పుచ్చకాయ తిన్న వెంటనే ఏమేమి తినకూడదంటే: నీళ్లు తాగడం: పుచ్చకాయలో ఇప్పటికే నీటి శాతం చాలా ఎక్కువ. దీన్ని తిన్న వెంటనే మళ్ళీ నీళు తాగడం వల్ల కడుపులో నీటి నిల్వ మరింత పెరిగి, జీర్ణ ఎంజైమ్స్ పలుచబడిపోతాయి. దీనివల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి, పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల వరకు నీళ్లు తాగడం మానుకోవాలి. పాల ఉత్పత్తులు: పుచ్చకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. పాల పదార్థాలు, పుచ్చకాయ కలిసినప్పుడు కడుపులో రసాయన ప్రతిస్పందన జరిగి, జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు లేదా లూజ్ మోషన్స్ వంటి సమస్యలు రావొచ్చు. అందుకే పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట లేదా రెండు గంటల వ్యవధి ఇచ్చి పాల ఉత్పత్తులు తీసుకోవడం మంచిది. ఖీవఇనీఎఎవనిటవట రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు"ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలు: పప్పులు, మాంసం, చేపలు వంటి ప్రోటీన్ ఎక్కువగా ఉండే పదార్థాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. పుచ్చకాయ త్వరగా జీర్ణమై, కడుపులో నుంచి ముందుకు కదలడానికి సిద్ధంగా ఉంటుంది. ఇలాంటి సమయంలో నెమ్మదిగా జీర్ణమయ్యే ప్రోటీన్ ఫుడ్స్ తీసుకుంటే, పుచ్చకాయ జీర్ణ క్రియకు ఆటంకం ఏర్పడుతుంది. ఇది కడుపులో అజీర్ణం, పులియడం), గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలకు దారితీస్తుంది. జిడ్డుగా ఉండే ఆహారాలు: వేపుళ్ళు, ఫ్రైడ్ ఫుడ్స్, మిఠాయిలు వంటి జిడ్డుగా ఉండే లేదా కొవ్వు అధికంగా ఉండే పదార్థాలు కూడా పుచ్చకాయ తిన్న వెంటనే తీసుకోకూడదు. కొవ్వు పదార్థాలు చాలా నెమ్మదిగా జీర్ణమవుతాయి. పుచ్చకాయ త్వరగా జీర్ణమయ్యే ప్రయత్నంలో ఉండగా, ఈ కొవ్వు పదార్థాలు జీర్ణ వ్యవస్థను మరింత నెమ్మదిస్తాయి. దీనివల్ల కడుపులో భారంగా అనిపించడం, అజీర్ణం, అసౌకర్యం వంటివి కలుగుతాయి. ఇతర పండ్లు: చాలామంది పండ్లను కలిపి తినడం చేస్తుంటారు. అయితే, పుచ్చకాయను ఎప్పుడూ విడిగా తీసుకోవడం ఉత్తమం అని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా పుల్లగా ఉండే పండ్లు లేదా త్వరగా జీర్ణమయ్యే ఇతర పండ్లతో కలిపి వెంటనే తినకూడదు. వివిధ పండ్లు వేర్వేరు సమయాల్లో, వేర్వేరు రేట్లలో జీర్ణమవుతాయి. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమవుతుంది. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే లేదా ఆమ్లత్వం ఎక్కువగా ఉండే పండ్లతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో పులియబెట్టే ప్రక్రియ జరిగి, గ్యాస్, కడుపు నొప్పి, అజీర్ణం వంటి సమస్యలు రావొచ్చు. పండ్లు తినేటప్పుడు ఒకే రకం పండు తినడం లేదా పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట వ్యవధి ఇవ్వడం ఉత్తమం. ఎంతో ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని ఇబ్బందులు తప్పవు. పుచ్చకాయలోని పూర్తి ప్రయోజనాలను పొందాలంటే, అది తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల నుంచి ఒక గంట వరకు ఏమీ తినకుండా ఉండటం మంచిది. ఈ చిన్న జాగ్రత్త పాటించడం వల్ల మీ జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది, పుచ్చకాయలోని పోషకాలు శరీరానికి పూర్తిగా అందుతాయి. పుచ్చకాయను ఆస్వాదిస్తూనే, ఈ జాగ్రత్తలు పాటించి ఆరోగ్యంగా ఉండండి!

# అందంతో పాటు ఆరోగ్యం కావాలంటే ఈ జ్యూస్ తాగండి!



సహజంగా ఆకుకూరల్లో లభించే పోషకాలు, మిటమిన్లు ఇతర ఏ కూరగాయల్లోనూ అంతగా లభించవు. ఆకు కూరలు తినడం ఆరోగ్యానికి మంచిది అని డాక్టర్లు చెబుతుంటారు..మరి అవే ఆకు కూరలను జ్యూస్ చేసుకొని తాగితే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఆకుకూరలలో పాలకూరకు ఒక ముఖ్యమైన స్థానం ఉంది. పాలకూర పుష్కలంగా పోషకాలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. పాలకూర జ్యూస్ తో ఈ సమస్యలకు చెక్ పాలకూరను జ్యూస్ చేసుకొని తాగడం వలన మనకు పుష్కలంగా యాంటీ ఆక్సిడెంట్లు కావలసినన్ని లభిస్తాయి.. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి ఉపయోగపడతాయి ,చర్మం పొడిబారకుండా ,ముడతలు రాకుండా కాపాడతాయి. పాలకూరలో మిటమిన్ ఏ కంటి చూపు సమస్య ఉన్నవారికి, రే చీకటితో బాధపడేవారికి ఉపయోగపడుతుంది . కాబట్టి పాలకూర జ్యూస్ తాగడం వలన ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చు. పాలకూర జ్యూస్ తో హైబీపీ నియంత్రణ పుట్టిన పసి పిల్లలకు పాలిచ్చే తల్లులకు పాల ఉత్పత్తి పెరగడం కోసం పాలకూర జ్యూస్ తాగితే ప్రయోజనం ఉంటుంది. పాలకూర జ్యూస్ వలన పాల ఉత్పత్తి పెరుగుతుంది.. పాలకూర జ్యూస్ తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందడమే కాకుండా రక్తపోటు సమస్యతో బాధపడేవారికి ఉపశమనం కలుగుతుంది. పాలకూరలో పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి . ఇది హైపర్ టెన్షన్ ను తగ్గిస్తుంది గుండె ఆరోగ్యానికి పాలకూర జ్యూస్ మెదడు పనితీరుని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని అరికడుతుంది. కాలేయ వ్యాధులను దూరం చేస్తుంది. మలబద్దక సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది.పాలకూర జ్యూస్ ను డైలీ కాకపోయిన్ వారంలో ఒకటి రెండు సార్లు తాగితే క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు ముందుగానే జాగ్రత్త పడొచ్చని వైద్య నిపుణులు చెప్తున్నారు. పాలకూర జ్యూస్ తాగటం గుండె సంబంధిత వ్యాధుల నుండి విముక్తి కలిగిస్తుంది. బార్లీ నీళ్ళతో బీపీ, షుగర్ కంట్రోల్.. ఇంకా బోలెడు బెనిఫిట్స్.. వదిలిపెట్టొద్దు! పాలకూర జ్యూస్ తో అందం, ఆరోగ్యం పాలకూర జ్యూస్ తో చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. జుట్టుకు బలం చేకూరుతుంది. జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.త్వరగా వృద్ధాప్య ఛాయలు రాకుండా ఉంటాయి. పాలకూర జ్యూస్ మన చర్మం ముడతలు రాకుండా చేస్తుంది.అందం, ఆరోగ్యం రెండింటినీ ఇచ్చే పాలకూరను జ్యూస్ రూపంలోనూ, స్మూతీ రూపంలోనూ చేసుకుని తీసుకుంటే మంచిది.

# నల్ల శనగల ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అసలే వదిలిపెట్టరు! ః

మన శరీర ఆరోగ్యానికి దోహదం చేసే ఆహారాలలో నల్ల శనగలు ఒకటి . నానబెట్టిన నల్లశనగలు ఒక వంద గ్రాములు కనుక మీరు తిన్నట్లయితే శక్తి పెరిగి జీర్ణవ్యవస్థ మెరుగుపడి కండరాలు బలంగా మారుతాయి. ఆ రోజంతా మంచి ఎనర్జీతో ఉత్సాహంగా ఉంటారు . అంతేకాదు మీ శరీరానికి కావలసిన అన్ని రకాల ప్రోటీన్లు ఈ నల్ల శనగలలో పుష్కలంగా ఉండటం వలన అలసట రాదు. నల్ల శనగలతో ఆరోగ్యం అధిక బరువుతో, చెడు కొలెస్ట్రాల్ కలిగి ఇబ్బంది పడుతున్న వారికి సన్న బడటానికి, అధిక బరువుతో పాటు కొలెస్ట్రాల్ తగ్గడానికి నానబెట్టిన నల్ల శనగలు బాగా దోహదపడతాయి. మలబద్ధక నివారణకు మంచి ఉపయోగం ఉంటుంది. నల్ల శనగలలో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. రోజు ఒక అరకప్పు నానబెట్టిన నల్ల శనగలు ఒక వారం రోజుల పాటు క్రమం తప్పకుండా తింటే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యం, బ్లడ్ షుగర్ కు నల్ల శనగలు నల్ల శనగలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మిటమిన్ బీ 6, మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉండి మెదడు మరియు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచటం కోసం నల్ల శనగలు ఉపయోగపడుతున్నాయి. బ్లడ షుగర్ ని నియంత్రించేందుకు నల్ల శనగలు అత్యద్భుతంగా పనిచేసే మంచి ఆహారంగా చెప్పుకోవచ్చు. కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలకు ఉపశమనం కలుగుతుంది.. ముఖ్యంగా



మల బద్ధకంతో బాధపడేవారికి మంచి ఫలితాలు ఉంటాయి.. నల్ల శనగలతో ఈ లాభాలు కూడా నల్ల శనగలతో గుండెకు రక్త ప్రసరణ బాగా జరిగి గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. నరాల బలహీనత ఉన్న వారికి దివ్య ఔషధంగా ఇది ఉపయోగపడుతుంది. ఎన్నో మానసిక సమస్యలకు, నరాల బలహీనత, నరాల సమస్యలకు నల్ల శనగలు ఉపయుక్తం. నానబెట్టిన నల్ల శనగలు తింటే మంచి రిజల్ట్ వస్తుందని చెప్తున్నారు. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "పాకిస్థాన్ కు బిగ్ షాక్.. రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు" 2-3 లీటర్లు 1-2 లీటర్లు 4-5 లీటర్లు సరిపడా తాగితే చాలు శక్తికి నల్ల శనగలు శనగలు కాల్షియం, ఫాస్పరస్ వంటి మంచి పోషకాలను కలిగి ఉండటం వల్ల ఎముకలు బలంగా ఉంటాయి. శనగలు చర్మ ఆరోగ్యానికే కాదు, జుట్టు ఆరోగ్యానికి కూడా దోహదం చేస్తుంది. శనగలు శరీరానికి తగినంత శక్తిని ఇవ్వటానికి సహాయపడతాయి.

# ఎండాకాలం.. చల్లచల్లగా ఐస్ వేసిన జ్యూస్ లు తాగుతున్నారా? జాగ్రత్త!

ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి. ఎండాకాలంలో చల్లచల్లని కూల్ కూల్ గా ఉండే జ్యూసులు తాగడాన్ని చాలామంది ఇష్టపడుతుంటారు. ఇంట్లో జ్యూసులు తయారు చేసుకోలేని వారు, బయట జ్యూస్ పాయింట్ల మీద ఆధారపడుతుంటారు. అయితే జ్యూస్ పాయింట్స్ వద్ద తయారు చేసే జ్యూసులు ఏమాత్రం మంచిది కాదని, వాటిలో వినియోగించే ఐస్ తో కూడా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రా ఐస్ వేసిన జ్యూస్ లతో అనారోగ్యాలు సాధారణంగా



మంచినీళ్లతో ఇంట్లో తయారు చేసుకునే ఐస్ క్యూబ్స్ బాగానే ఉంటాయి. కానీ బయట జ్యూస్ పాయింట్ల వద్ద దొరికే రా ఐస్ మాత్రం అనేక ఆరోగ్య ప్రమాదాలకు కారణమని చెప్పొచ్చు. దీనిని శుభ్రమైన నీళ్లతో తయారు చేయకపోవడం వల్ల, వీటిలో కలుషితాలు, మలినాలు ఉండే అవకాశం ఉంటుంది. రా ఐస్ లో హానికరమైన బ్యాక్టీరియా ఉండడంవల్ల ఇది అనేక రోగాలకు కారణమవుతుంది. . ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" ఐస్ వేసిన జ్యూస్ లతో ఈ అనారోగ్య సమస్యలు రా ఐస్ లో నోరో వైరస్, ఈకోలీ వంటి బ్యాక్టీరియా ఉంటాయి. ఇవి వ్యాధి కారకాలుగా చెప్పవచ్చు. అయితే ఈ రా ఐస్ తో తయారు చేసిన జ్యూసులు తాగినప్పుడు జీర్ణ సంబంధితమైన సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. వీటితో గొంతు నొప్పి, దగ్గు, జలుబు వంటి సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. వాంతులు , విరోచనాలు, డీహైడ్రేషన్ వంటి సమస్యలు కూడా రావచ్చు. బయట జ్యూస్ పాయింట్ల వద్ద జ్యూస్ తాగొద్దు ఆస్తమా, బ్రాంకైటిస్, సైనస్ వంటి సమస్యలు ఉన్నవారు ఈ రా ఐస్ తో తయారు చేసినటువంటి జ్యూసులు తాగకుండా ఉంటేనే మంచిది. విపరీతమైన ఎండల్లో తీవ్రమైన దాహంతో ఉన్నవాళ్లు జ్యూస్ పాయింట్స్ వద్దకు వెళ్లి చల్ల చల్లగా వేసిన ఐస్ తో ఉన్న జ్యూస్లను ఒకటికి రెండు గ్లాసులు తాగుతూ ఉంటారు. ఇది తీవ్ర ఆరోగ్య సమస్యలను కలిగిస్తుందని, సాధ్యమైనంత వరకు బయట జ్యూస్ లు తాగకుండా ఉంటేనే మంచిదని చెబుతున్నారు. ఒక జ్యూస్ లు మాత్రమే కాదు బయట రా ఐస్ తో తయారు చేసిన ఏ పానీయాలను తాగకుండా ఉంటేనే మంచిదని సూచిస్తున్నారు.

# ఐరన్, కాల్షియం లోపంతో బాధపడుతున్నారా.. అయితే ఈ సూపర్ ఫుడ్ ట్రై చేయండి!


మన సంప్రదాయ ఆహారంలో రాగులకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో, రాగులను రోజూవారీ ఆహారంలో విరివిగా ఉపయోగిస్తారు. వీటిని పేద ప్రజల ఆహారంగా భావించినప్పటికీ, పోషకాల విషయంలో ఇవి ఏ మాత్రం తక్కువ కాదు. నిజానికి, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న రాగులు, నేడు ఆరోగ్య స్పృహ కలిగిన వారి ఆహారంలో ఒక భాగంగా మారుతున్నాయి. రాగులు పోషకాల గని. వీటిలో కాల్షియం, ఐరన్ మాత్రమే కాదు, ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు , ఇతర ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. 100 గ్రాముల రాగులలో 344 మి.గ్రా కాల్షియం ఉంటుంది. ఐరన్ 3.9 మి.గ్రా, ఫైబర్ 11 గ్రాములు , ప్రోటీన్ 7.3 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 72 గ్రాములు, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్ వంటివి అధికంగా ఉంటాయి. దీనిలో బి విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు కూడా లభిస్తాయి. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" కాల్షియం పెంచడంలో సహాయం: రాగులు శరీరంలో కాల్షియం , ఐరన్ స్థాయిలను పెంచడానికి నిజంగానే సహాయపడతాయి. వీటిల్లో కాల్షియం చాలా ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇతర ధాన్యాలతో పోలిస్తే, రాగులలో 5 నుండి 10 రెట్లు ఎక్కువ కాల్షియం ఉంటుంది. పాలు, పాల ఉత్పత్తులు తినని వారికి రాగులు ఒక గొప్ప ప్రత్యామ్నాయం. కాల్షియం ఎముకలు , దంతాల ఆరోగ్యానికి చాలా అవసరం. పిల్లలు, వృద్ధులలో ఎముకలు బలహీనపడకుండా రాగులు సహాయపడతాయి. ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులను నివారించడంలో కూడా ఉపయోగపడతాయి. కాల్షియం కండరాల సంకోచానికి కూడా అవసరం. రాగులు కండరాలు సక్రమంగా పనిచేయడానికి సహాయపడతాయి. ఐరన్ పెంపు రాగులలో ఐరన్ కూడా గణనీయమైన మొత్తంలో ఉంటుంది. ఇది రక్తహీనత (అనీమియా) సమస్యను నివారించడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా మహిళలు , పిల్లలలో ఐరన్ లోపం సర్వసాధారణం. రాగులను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఐరన్ స్థాయిలను పెంచుకోవచ్చు. ఐరన్ శరీరంలోని కణాలకు ఆక్సిజన్‌ను చేరవేయడానికి అవసరం. తగినంత ఐరన్ లేకపోతే, అలసట, నీరసం వంటి సమస్యలు వస్తాయి. రాగులు ఐరన్ స్థాయిలను పెంచి, శక్తిని అందిస్తాయి. ఐరన్ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతుంది. రాగులు శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

# ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా? ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా?

ఖర్జూరం.. తీయటి రుచికి, మెత్తటి స్పర్శకు మారుపేరు. ఎడారి ప్రాంతపు బంగారంగా పిలువబడే ఈ ఫలం ఎన్నో పోషక విలువలతో నిండి ఉంటుంది. తక్షణ శక్తిని అందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రక్తహీనతను తగ్గించడంలో ఖర్జూరం ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే చాలామంది ఖర్జూరాన్ని తమ ఆహారంలో భాగంగా చేసుకుంటారు. అయితే, కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది. లేదంటే కొన్ని ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎవరు ఆ ఖర్జూరం తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర స్థాయిల పెంపు: ఖర్జూరంలో సహజ చక్కెరలు (ఫ్రక్టోజ్, గ్లూకోజ్) అధికంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఇది వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఒకవేళ తినాలనిపిస్తే, వైద్యుల సలహా మేరకు చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. వారి డైట్‌లో భాగంగా ఇతర ఆహారాలను బ్యాలెన్స్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" ఊబకాయంతో బాధపడుతున్నవారు: ఖర్జూరంలో కేలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఒక సాధారణ సైజు ఖర్జూరంలో సుమారు 20-25 కేలరీలు ఉంటాయి. అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్నవారు ఎక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల వారి బరువు మరింత పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా చాలా తక్కువ మొత్తంలో తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ తీసుకోవాలనుకుంటే, వారి రోజువారీ కేలరీల లెక్కల్లో దాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. మూత్రపిండాల సమస్యలు పెంపు. ఖర్జూరంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన వ్యక్తులకు ఇది మంచిదే అయినప్పటికీ, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా హైపర్‌కలేమియాతో బాధపడుతున్నవారు ఎక్కువ పొటాషియం తీసుకోవడం ప్రమాదకరం. వారి శరీరంలోని మూత్రపిండాలు అదనపు పొటాషియంను సమర్థవంతంగా తొలగించలేవు. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

# స్పోర్ట్స్ న్యూస్


## తిరిగొచ్చిన సాల్ట్.. వెంకటేశ్ అయ్యర్‌ను కాదు అతడిని తప్పించండి: సెహ్వాగ్



ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు అగ్రస్థానంలో కొనసాగుతోంది. క్వాలిఫయర్ 1లో గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది. అయితే గాయం కారణంగా జట్టుకు దూరమైన స్టార్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ ఫిట్‌నెస్ సాధించి జట్టులో చేరాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో సాల్ట్ ఆడకపోయినా.. ప్లే ఆఫ్స్‌లో బరిలోకి దిగే అవకాశం ఉంది. సాల్ట్ గైర్హాజరీలో బెథెల్ ఓపెనర్‌గా వచ్చిన సంగతి తెలిసిందే. కానీ ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో ఎస్‌ఆర్‌హెచ్‌పై వెంకటేశ్ అయ్యర్‌ను ఓపెనర్‌గా దింపారు. సాల్ట్ రావడంతో ఆర్సీబీకి జట్టు కూర్పు తలనొప్పిగా మారింది. గత రెండు మ్యాచ్‌ల్లో అద్భుతమైన ఫామ్ కనబరిచిన వెంకటేశ్ అయ్యర్‌ను తప్పిస్తారా? అనే ప్రశ్నలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో టీమిండియా దిగ్గజం వీరేంద్ర సెహ్వాగ్ ఆర్సీబీకి పలు కీలక సూచనలు చేశాడు.'సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై ఓడినా ఆర్సీబీ బ్యాటింగ్‌లో కొన్ని సానుకూల అంశాలు కనిపించాయి. ముఖ్యంగా ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్న వెంకటేశ్ అయ్యర్.. అద్భుతమైన ఆటతీరు కనబరుస్తున్నాడు. ఫిట్‌నెస్ సాధించిన ఫిల్ సాల్ట్ జట్టులోకి వస్తే.. వెంకటేశ్ అయ్యర్‌ను కాకుండా మరో ప్లేయర్‌ను తప్పించాలి. వెంకటేశ్ అయ్యర్ టాపార్డర్‌లో ఆడినప్పుడే తన అత్యుత్తమ ఆటను కనబరుస్తాడు. ఈ సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌పై 73 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. ఎస్‌ఆర్‌హెచ్‌పై ఓపెనర్‌గా వచ్చి 19 బంతుల్లోనే 44 పరుగులు చేసి జట్టుకు మంచి ఆరంభాన్ని ఇచ్చాడు. ఫిల్ సాల్ట్ తిరిగి ఫిట్‌నెస్ సాధించడంతో ఆర్సీబీకి జట్టు ఎంపిక తలనొప్పిగా మారింది. ఈ విషయంలో మాత్రం మాకు స్పష్టమైన అభిప్రాయం ఉంది. వెంకటేశ్ అయ్యర్‌ను మాత్రం జట్టు నుంచి తప్పించే ప్రయత్నాలు చేయొద్దు. అతడి అవసరం ఇప్పుడు జట్టుకు ఉంది. సాల్ట్ జట్టులోకి వస్తే జితేశ్ శర్మను తప్పించండి. ప్రస్తుతం జితేశ్ ఫామ్‌లో లేడు. ఇక కీపింగ్ విషయానికొస్తే.. సాల్ట్ కూడా వికెట్ కీపర్ కాబట్టి ఆర్సీబీకి ఇబ్బంది ఉండదు' అని సెహ్వాగ్ సూచించాడు.


## చరిత్ర సృష్టించిన పాటిదార్..

### అత్యంత వేగవంతమైన భారత బ్యాటర్..



స్పోర్ట్స్ డెస్క్: ఐపీఎల్ 2026లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ రజత్ పాటిదార్ ఓ అరుదైన రికార్డును సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగంగా 100 సిక్సర్లు పూర్తి చేసిన భారత ఆటగాడిగా నిలిచాడు. శుక్రవారం ఎస్‌ఆర్‌హెచ్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను బాదిన ఏకైక సిక్సర్‌తో సిక్సర్ల సెంచరీ పూర్తి చేశాడు. పాటిదార్ 50 ఇన్నింగ్స్‌ల్లో 100 సిక్సర్లు కొట్టాడు. గతంలో ఈ రికార్డు చెన్నై సూపర్ కింగ్స్ ఆటగాడు శివమ్ దూబె పేరిట ఉండేది. సిక్సర్ల సెంచరీ పూర్తి చేసేందుకు దూబెకు 59 ఇన్నింగ్స్‌లు అవసరమయ్యాయి.ఐపీఎల్ చరిత్రలో ఓవరాల్‌గా, ఈ రికార్డు విండీస్ విధ్వంసకర వీరుడు క్రిస్ గేల్ పేరిట ఉంది. అతడు 37 ఇన్నింగ్స్‌ల్లోనే 100 సిక్సర్లు పూర్తి చేశాడు. విండీస్‌కే చెందిన ఆండ్రీ రసెల్ రెండో స్థానంలో ఉన్నాడు. రసెల్ 100 సిక్సర్ల మార్కును 47 ఇన్నింగ్స్‌లు అందుకున్నాడు. వీరిద్దరి తర్వాత మూడో స్థానంలో పాటిదార్ ఉన్నాడు. బంతుల పరంగానూ అత్యంత వేగంగా 100 సిక్సర్లు పూర్తి చేసిన ఆటగాళ్ల జాబితాలో కూడా పాటిదార్ మూడో స్థానంలో ఉన్నాడు. 100 సిక్సర్ల ఫీట్?ను సాధించేందుకు పాటిదార్‌కు 933 బంతులు అవసరం కాగా.. రసెల్ 657 బంతులు, నికోలస్ పూరన్ 884 బంతుల్లోనే ఈ ఘనత సాధించాడు. ఈ జాబితాలో క్రిస్ గేల్ పాటిదార్ తర్వాతి స్థానంలో ఉండటం విశేషం. గేల్ 943 బంతుల్లో ఈ ఫీట్ సాధించాడు.మ్యాచ్ విషయానికొస్తే..ఎస్‌ఆర్‌హెచ్ చేతిలో 55 పరుగుల తేడాతో ఆర్సీబీ పరాజయంపాలైంది. గెలిచినా ఎస్‌ఆర్‌హెచ్‌కు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. పాయింట్ల పట్టికలో మూడో స్థానంతో సరిపెట్టుకొని ఎలిమినేటర్ గండాన్ని తప్పించుకోలేకపోయింది. ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓడిన జట్టు ఇంటిముఖం పడుతుంది. ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఎస్‌ఆర్‌హెచ్ ఎదుర్కోబోయే జట్టు ఇంకా ఖరారు కాలేదు. ఈ బెర్త్ కోసం రాజస్థాన్, పంజాబ్, కేకేఆర్, ఢిల్లీ పోటీపడుతున్నాయి.

## రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్‌లకు వైభవ్ టెన్షన్!




స్పోర్ట్స్ డెస్క్: వన్డే వరల్డ్‌కప్ 2027 టోర్నీకి ఇప్పటి నుంచే ఓపెనింగ్ జోడీపై టీమిండియా యాజమాన్యం కసరత్తులు చేస్తుందని సమాచారం. దిగ్గజ ఓపెనర్ రోహిత్ శర్మను ఫిట్‌నెస్ కారణాల దృష్ట్యా టోర్నీ నుంచి తప్పించాలని బీసీసీఐ సెలక్టర్లు భావిస్తున్నట్లు ఇటీవల వార్తలు వైరల్ అయ్యాయి. ఈ క్రమంలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు జోడీగా ఇషాన్ కిషన్‌ను ఆడిస్తూ.. బ్యాకప్ ఓపెనర్‌గా యశస్వి జైస్వాల్‌ను ఎంపిక చేస్తారనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలో తాజాగా ఓ వార్త బయటకు వచ్చింది. మరి.. ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం..రోహిత్ శర్మ ఫిట్‌నెస్‌కు లోబడి.. అఫ్గానిస్థాన్ తో స్వదేశంలో జరిగే వన్డే సిరీస్‌లో ఆడతాడని బీసీసీఐ తెలిపింది. మరోవైపు.. అఫ్గన్‌తో ఏకైక టెస్టుకు ఎంపికైన యశస్వి జైస్వాల్‌ను వన్డేలకు మాత్రం పక్కనపెట్టారు. ఈ నేపథ్యంలో శ్రీలంకలో భారత్-'ఎ' జట్టు తరఫున గనుక యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ నిలకడగా రాణిస్తే.. వన్డే వరల్డ్‌కప్2027 నేపథ్యంలో వైభవ్ పేరును సెలక్టర్లు పరిగణనలోకి తీసుకుంటారనే టాక్ వినిపిస్తోంది. ఈ విషయం గురించి బీసీసీఐ సన్నిహిత వర్గాలు ఓ స్పోర్ట్స్ బ్లాగర్‌కు తెలిపారు.'వైభవ్ సూర్యవంశీ త్వరలోనే భారత జట్టులో ఆడబోతున్నాడు. భారత్-ఎ తరఫున అతడి ప్రదర్శనను బట్టి ఎంత త్వరగా జాతీయ జట్టులోకి వస్తాడన్నది తెలుస్తుంది. సెలక్టర్లు అతడి ఆట తీరును నిశితంగా పరిశీలిస్తున్నారు. వైభవ్ ఇలాగే నిలకడగా ఆడుతూ.. ఫామ్ కొనసాగిస్తే వన్డే వరల్డ్‌కప్2027 ఆడే భారత జట్టులో చోటు దక్కించుకోవడం పెద్ద కష్టమేమీ కాదు' అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. ఒకవేళ వైభవ్ గనుక ఊహించని రీతిలో ఈ జట్టులోకి వస్తే ..భారత క్రికెట్‌లో అదొక సంచలనమే అవుతుంది. ప్రస్తుతం ఐపీఎల్ 2026 సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ రాజస్థాన్ రాయల్స్ తరఫున అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్నాడు . అతడు 13 ఇన్నింగ్స్‌ల్లో 44.53 సగటుతో, 236కు పైగా స్ట్రైక్ రేట్‌తో 579 పరుగులు సాధించాడు. అతడికి ఈ సీజన్‌లో ఒక సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.



## ఐపీఎల్ 2026: పంజాబ్ ప్లే ఆఫ్స్‌కు వెళ్లాలంటే.. సమీకరణాలు ఇలా!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 కీలక దశకు చేరుకుంది. ఇప్పటికే మూడు జట్లు ప్లే ఆఫ్స్‌కు చేరుకోగా.. నాలుగో స్థానం కోసం పోటీ తీవ్రతరమైంది. రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఆ ఒక్క ప్లే ఆఫ్స్ బెర్తు కోసం పోటీ పడుతున్నాయి. టోర్నీ ఆరంభంలో వరుస విజయాలతో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న పంజాబ్ కింగ్స్.. అనూహ్యంగా గాడీ తప్పింది. వరుసగా ఏడు విజయాల తర్వాత ఆడిన అన్నింట్లోనూ ఓడి.. ప్లే ఆఫ్స్ బెర్తు కోసం శ్రమిస్తోంది. నేడు పంజాబ్.. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో చావో రేవో మ్యాచ్ ఆడనుంది. మరి పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు వెళ్లాలంటే.. సమీకరణాలు ఎలా ఉన్నాయంటే..లఖ్‌నవూపై పంజాబ్ కింగ్స్ గెలిచి.. ముంబైపై ఆర్‌ఆర్ ఓడినా కోల్‌కతా రూపంలో పంజాబ్‌కు ముప్పు పొంచి ఉంది. కేకేఆర్.. ఢిల్లీ క్యాపిటల్స్‌పై గెలిస్తే నెట్‌రన్ రేట్ కారణంగా పంజాబ్‌కు షాక్ తగిలే అవకాశం ఉంది. ఉదాహరణకు పంజాబ్ కేవలం ఒక్క పరుగుతో లఖ్‌నవూపై గెలిస్తే.. కేకేఆర్ దాదాపు 52 పరుగుల తేడాతో ఢిల్లీపై విజయం సాధించాలి. ఏదైనా అద్భుతం జరిగితే తప్ప ఇది సాధ్యపడదు. కానీ ఇన్ని ట్విస్టులు ఇచ్చిన ఐపీఎల్ 2026లో ఏదైనా జరిగే అవకాశం లేకపోలేదని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరి పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు వెళ్లనుందా? లేదా? అనేది చూడాల్సి ఉంది.

## షేక్‌హ్యాండ్ వివాదం.. కోహ్లీ అలా చేసి ఉండకూడదు: ఇర్ఫాన్ పఠాన్



ఐపీఎల్ 2026లో భాగంగా ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఓడిన సంగతి తెలిసిందే. అయితే మ్యాచ్ సందర్భంగా ట్రావిస్ హెడ్, విరాట్ కోహ్లీ మధ్య జరిగిన వాగ్వాదం క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. మ్యాచ్ ముగిసిన తర్వాత విరాట్.. ఎస్‌ఆర్‌హెచ్ బ్యాటర్ హెడ్‌కు షేక్‌హ్యాండ్ ఇవ్వకపోవడంతో ఈ వివాదం మరింత ముదిరింది. దీనిపై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ కీలక వ్యాఖ్యలు చేశాడు.'కోహ్లీ కూడా ఆస్ట్రేలియా ప్లేయర్ల తరహాలోనే దూకుడుగా ఆడటాన్ని ఇష్టపడతాడు. మ్యాచ్ సమయంలో విరాట్, హెడ్ మధ్య మాటల యుద్ధం జరిగింది. హెడ్ మ్యాచ్ మధ్యలో కోహ్లీని రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడంతో ఈ వివాదం మొదలైంది. విరాట్ కూడా దీనిపై ఘాటుగా స్పందించాడు. అయితే అప్పటితోనే ఆ వివాదం ముగిసిందని భావించా. కానీ మ్యాచ్ ముగిసిన తర్వాత సన్‌రైజర్స్ ప్లేయర్లకు షేక్‌హ్యాండ్ ఇస్తూ వచ్చిన విరాట్.. హెడ్‌కు మాత్రం ఇవ్వలేదు. మ్యాచ్ సమయంలో ఒక ప్లేయర్ అగ్రెషన్‌గా ఉండటం సహజమే. కానీ షేక్‌హ్యాండ్ విషయంలో మాత్రం కోహ్లీ అలా చేసి ఉండకూడదు. అందరికీ కరచాలనం చేస్తూ వస్తున్నప్పుడు హెడ్‌కు కూడా ఇచ్చేస్తే అక్కడితో ఆ వివాదం ముగిసేది' అని ఇర్ఫాన్ పఠాన్ వెల్లడించాడు.

**ఇంతకీ ఏం జరిగిందంటే..?**

ఉప్పల్ వేదికగా ఆర్సీబీ-ఎస్‌ఆర్‌హెచ్ జట్లు చివరి లీగ్ మ్యాచ్‌ను ఆడేశాయి. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 255 పరుగులు చేసింది. ఛేదనలో ఆర్సీబీ 200 పరుగులకే పరిమితమైంది. ఇందులో విరాట్ కోహ్లీ పెద్దగా రాణించలేదు. 11 బంతుల్లో 15 పరుగులు మాత్రమే చేశాడు. ఈ మధ్యలోనే విరాట్, హెడ్‌ల మధ్య వాగ్వాదం జరిగింది. 'భారీ షాట్లు కొట్టు..' అంటూ కోహ్లీని రెచ్చగొట్టేలా హెడ్ వ్యాఖ్యలు చేయడంతో ఈ వివాదం మొదలైంది. కోహ్లీ కూడా ఘాటుగా స్పందిస్తూ.. 'నువ్వు వచ్చి ఆఫ్ స్పిన్ వేయ్.. అప్పుడు భారీ షాట్లు కొడతా. అయినా నువ్వు ఎప్పుడూ ఇంపాక్ట్ ప్లేయర్‌గానే వస్తావు కదా' అంటూ ఫైరయ్యాడు. ఆ తర్వాత కరచాలనం చేస్తున్నప్పుడు విరాట్.. హెడ్‌కు షేక్‌హ్యాండ్ ఇవ్వలేదు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## ఐపీఎల్ కంటే దేశవాళీ క్రికెట్ ఆడటమే కష్టం: ఎల్ఎస్‌జీ యువ ప్లేయర్



ఐపీఎల్ 2026లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తరఫున ప్రాతినిధ్యం వహించిన యువ ప్లేయర్ ముకుల్ చౌదరి అద్భుతమైన ఆటతీరు కనబర్చాడు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ.. మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనలు చేశాడు. కేకేఆర్‌పై ఓడిపోతుందనుకున్న మ్యాచ్‌లో ఆఖరి వరకు క్రీజులో ఉండి జట్టును గెలిపించాడు. ఈ టోర్నీ నుంచి లఖ్‌నవూ జట్టు ఎలిమినేట్ అయిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ పార్టీ స్పాయిలర్‌గా మారిన ఎల్ఎస్‌జీ.. ఎలిమినేట్ అయ్యాక విజయాలు సాధిస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలో ముకుల్ చౌదరి ఐపీఎల్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్ కంటే దేశవాళీ క్రికెట్ ఆడటమే కష్టమని వెల్లడించాడు.'ఐపీఎల్‌లో మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే లక్షలాది మంది మమ్మల్ని చూస్తుంటారు. అయితే కొన్ని విషయాల్లో మాత్రం ఇక్కడ పరిస్థితులు చాలా సులభంగా అనిపిస్తాయి. ప్రత్యర్థి బౌలర్ల బలాలు, వ్యూహాలు ముందే తెలుస్తాయి. వీడియో విశ్లేషణలు, డేటా అందుబాటులో ఉంటాయి. దేశవాళీ క్రికెట్‌లో ఇలాంటివేమీ ఉండవు. ఐపీఎల్‌లో కొత్తగా వచ్చిన ప్లేయర్‌కి కొంత మానసిక ఒత్తిడి ఉంటుంది. అయితే ప్రశాంతంగా ఉండి.. ఫ్లోలో వెళ్లిపోతే దాన్ని అధిగమించవచ్చు. ఈ సీజన్‌లో నాకు అవకాశం దక్కుతుందని అనుకోలేదు. కానీ వచ్చినా సిద్ధంగా ఉండాలని అనుకున్నా. తుది జట్టులోకి తీసుకున్నారని తెలిసినప్పుడు కాస్త టెన్షన్ అనిపించింది. మ్యాచ్ సమయంలో ప్రేక్షకుల హోరు, కెమెరాలు.. ఇవన్నీ నాకు కొత్తగా అనిపించాయి. కానీ మైదానంలోకి వెళ్లిన తర్వాత పెద్దగా తేడా అనిపించలేదు. సులువుగా ఆడేయొచ్చనే ధీమా వచ్చింది' అని ముకుల్ చౌదరి వెల్లడించాడు.

